దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS
CP PLUS
Panasonic
HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05


| విజయవాడ / VIJAYAWADA | సంపుటి : 24 / Vol.No : 24 | సంచిక : 192 / Issue No : 192 | ది. 5-10-2025 / Date : 5-10-2025 | ఆదివారం / Sunday | పేజీలు : 8 / Pages : 8 | వెల : రూ.1/- / Rs.1/- |
|---|---|---|---|---|---|---|

# ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్

- డ్రైవర్ల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేస్తాం
- ఆటోలపై జరిమానాల భారం తగ్గిస్తాం
- ప్రభుత్వం చేసే మంచి పనిని డ్రైవర్లే ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పరదాలు కట్టుకుని రాలేదు... దర్జాగా ఆటోలో వచ్చా
- చెడుపై మంచి సాధించిన విజయమే పండుగల స్ఫూర్తి
- దుష్టులు మళ్లీ రాకూడదు... అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు
- 'ఆటో డ్రైవర్ సేవలో...' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 2.90 లక్షల డ్రైవర్ల ఖాతాల్లో రూ.463 కోట్ల జమ
- క్యాంప్ ఆఫీసు నుంచి సభా ప్రాంగణం వరకు 14 కిలోమీటర్ల దూరం ఆటోలో ప్రయాణించిన సీఎం
- వేర్వేరు ఆటోల్లో సభా ప్రాంగణానికి వచ్చిన డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్









**విజయవాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించి లబ్దిదారులకు చెక్కులు అందించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు వారి బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేశారు. రాష్ట్రంలోని 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశారు. సభా ప్రాంగణంలో డ్రైవర్లు అందించిన ఖాకీ చొక్కాలను ధరించి సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ..."కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి. సంక్షేమం దరిచేరింది. ఉబర్, ర్యాపిడో వంటి యాప్ లు ఉన్నాయి. వీటి ద్వారా ఆటో డ్రైవర్లు కొంత మేర ఇబ్బంది పడుతున్నారు. వాటిని ప్రభుత్వం కంట్రోల్ చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఆటో డ్రైవర్ల కోసం ఓ యాప్ తెస్తాం. ఆ యాప్ ద్వారా ఆటో డ్రైవర్లకు బుకింగ్ లు వచ్చేలా చూస్తాం. కిరాయి కోసం ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చు పెడతాం. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి... ఆటో డ్రైవర్ల భవిష్యత్తును మరింత మంచిగా తీర్చిదిద్దేలా పనిచేస్తాం. ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఎవరికి లంచాలు ఇవ్వకుండా, కార్యాలయాలకు తిరగకుండా అర్హుల అందరి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. అర్హులు ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా ప్రభుత్వానికి చెప్పండి... అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం."అని సీఎం చెప్పారు.

**గుంతలు పూడ్చాం... ఆటో రిపేర్ల ఖర్చు తగ్గించాం..**

"గత పాలకులు రోడ్లను అస్సలు ఏ మాత్రం పట్టించుకోలేదు... ధ్వంసం చేశారు. మేం వచ్చేసరికి రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. గత పాలకుల హయాంలో వాహనాల్లో ప్రయాణిస్తే ఒళ్లు హూనం అయ్యేది. ఆటోల రిపేర్లకే ఎక్కువ డబ్బులు ఖర్చు అయ్యేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల రిపేర్లపై పెద్ద ఎత్తున ఫోకస్ పెట్టాం. రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. దీంతో వాహనాలు సాఫీగా సాగుతున్నాయి. రిపేర్లు ఖర్చు తగ్గింది. గతంలో ఆటోలపై పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు. అనవసరంగా ఉన్న జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. చలనా విధానాన్ని సరళీకృతం చేయటంతో పాటు ఆటోలను ఈవీలుగా మారుస్తాం.. దీనికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. ప్రజలను ఇబ్బంది పెట్టకండి. మీరు సహకరిస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పండి..**

"ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. డ్రైవర్లకు పండుగ. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. 15 నెలల్లో ప్రతీ పేదవాడి జీవితంలో మార్పు తెచ్చే దిశగా మెరుగైన పాలన అందిస్తూ వచ్చాం. కూటమి ప్రభుత్వం సూపర్ 6 అమలు చేస్తుంటే... ప్రధాని మోదీ సూపర్ జీఎస్టీ తెచ్చి ఆర్థిక భారం తగ్గించారు. చెప్పిన పని చెప్పినట్లుగా చేసే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. దేశ చరిత్రలో మరే రాష్ట్రంలో లేని సంక్షేమం సూపర్ 6 ద్వారా ఏపీలోనే అమలు చేస్తున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే స్వేచ్ఛ ఇచ్చింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. దసరా జరుపుకున్నాం... ఓజీ సినిమా చూశాం.. ఇప్పుడు ఆటో డ్రైవర్ల సేవలో ఉన్నాం. ఇలా నిత్యం ఏదోక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమం చేపడుతూనే ఉన్నాం. ఆటోడ్రైవర్ల ఇంట్లో ఆడబిడ్డలు కూడా రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం వాడుకోవచ్చు. స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయ్యింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించాం. 25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. డ్రైవర్ల కోసమే కాదు... ప్రజలందరికీ మంచి జరిగేలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. మంచి చేస్తోన్న కూటమి ప్రభుత్వం గురించి డ్రైవర్లంతా ప్రజలకు వాస్తవాలు వివరించాలి. మంచి చేస్తున్న ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది." అని సీఎం వివరించారు.

# తెలంగాణలో రేవంత్ మళ్లీ గెలుస్తారా..?

## గెలవరు... ప్రశాంత్ కిశోర్ శపథం..!!




**పాట్నా/హైదరాబాద్, అక్టోబరు 4 (వార్తాప్రభ) :** తెలంగాణ రాజకీయాల పై ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేసారు. బీహార్ ఎన్నికల వేళ అక్కడ తల పడుతున్న రాజకీయ వ్యూహకర్త.. జన సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తెలంగాణ ఎన్నికల పైన సంచలన వ్యాఖ్యలు చేసారు. తనను రేవంత్ మూడు సార్లు కలిసిన విషయం బయట పెట్టిన ప్రశాంత్ కిశోర్.. తెలంగాణ లో భవిష్యత్ రాజకీయాల పైన తన అంచనాలను వెల్లడించారు. అదే సమయంలో రేవంత్ కు ప్రశాంత్ కిశోర్ చేసిన ఛాలెంజ్..బీహార్ ఎన్నికల వేళ తెలంగాణలో సంచలనంగా మారింది. ప్రశాంత్ కిశోర్ చేసిన కీలక వ్యాఖ్యలు ఇప్పుడు కాంగ్రెస్ లో కలకలం రేపాయి. ఒక టీవీ ఛానల్ అసెంబ్లీ నుంచి కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిశోర్ తెలంగాణ సీఎం రేవంత్ గురించి స్పందించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణకి వెళ్లి మరీ రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతానని శపథం చేసారు. రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ, మోడీ కాదు కదా ఎవరూ కాపాడలేరని చెప్పుకొచ్చారు. బీజేపీ, టీడీపీ ఇలా అన్ని పార్టీలు తిరిగి అతి కష్టం మీద ఒకసారి ముఖ్యమంత్రి అయ్యారని ఎద్దేవా చేసారు. అయితే, మళ్లీ ఇంకోసారి గెలవరని రేవంత్ ను ఉద్దేశించి ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. బీహార్ ప్రజల డీఎన్ఏ గురించి మాట్లాడిన రేవంత్ ఢిల్లీకి వచ్చి సహాయం చేయమని తనను మూడు సార్లు ఎందుకు అడిగారని నిలదీసారు. ఇప్పుడు బీహార్ ఎన్నికల్లో శక్తి మేర పోరాటం చేస్తున్న ప్రశాంత్ కిశోర్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారానికి కారణమవుతన్నాయి. దాదాపు మూడేళ్లుగా బీహార్ లో సొంత పార్టీతో బలం నిరూపించుకునేందుకు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నిస్తున్నారు. కాగా, తాజాగా చేసిన సర్వేల్లోనూ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ జన్ సూరజ్ పార్టీకి 11 నుంచి 14 దక్కుతాయని తేలింది. 2023లో తెలంగాణ ఎన్నికల ముందు రాష్ట్రంలో ప్రశాంత్ కిశోర్ తొలుత కేసీఆర్ కోసం పని చేసేందుకు రంగంలోకి దిగారు. ఆ తరువాత బీఆర్ఎస్ తో ఒప్పందం రద్దయింది. ఆ సమయంలో కేసీఆర్ ప్రాజెక్టులను ప్రకాశ్ రాజ్ తో కలిసి సందర్శించారు. ఇక.. ఇప్పుడు బీహార్ లో తన పార్టీకి వచ్చే సీట్లు.. పాత్రకు అనుగుణంగా ప్రకాశ్ రాజ్ తన భవిష్యత్ ఖరారు చేసే అవకాశం ఉంది. కాగా, రేవంత్ మరోసారి గెలవరని ప్రశాంత్ కిశోర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల స్పందన ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# ఫ్రీ బస్సు ఆటోకీ లింక్...వర్క్ అవుట్ అవుతుందా ?



**విజయవాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఏపీలో కూటమి ప్రభుత్వం తనది కాని బాటలో వెళ్తోంది. ఒకరి చెప్పులో కాలు పెట్టడం అంటే ఇదే అంటారు. ఉచితాలకు చంద్రబాబు వ్యతిరేకం అన్నది మొదటి నుంచి ఉంది. ఆయన సంస్కరణ వాది. చేపను పట్టడం నేర్పిస్తారు, తప్ప పట్టి చేతికి ఇవ్వరు. ఆయన 1995 నుంచి 2004 మధ్యలో ఉమ్మడి ఏపీలో చేసిన పాలన అలాగే ఉంటుంది. ఫలితంగానే బాబుకు మంచి పాలకుడు అన్న ఇమేజ్ వచ్చింది. అఫ్ కోర్స్ ఆయన ఎన్నికల్లో ఓటమికి కూడా కారణం ఆయన విధానాలు అని అంటారు. అయితే 2009 నుంచి బాబు ఆల్ ఫ్రీ బాబు అయి పోయారు. ఇక విభజన ఏపీలో ఆయన కొంత మేరకు ఉచితాలు ఇచ్చారు. అప్పటికీ ఆయనలో సంస్కరణవాది అలాగే బలంగా ఉన్నారు. కానీ 2024లో మాత్రం పూర్తిగా ఉచితాలకు జై కొట్టేశారు.

**ఎన్నడూ లేని విధంగా :** ఇక బాబు సూపర్ సిక్స్ హామీలతో ఏపీవ్యాప్తంగా ప్రచారం చేశారు. దాని ఫలితమో లేక జగన్ ప్రభుత్వం మీద ఉన్న తీవ్ర వ్యతిరేకత కారణమో కానీ ఎన్నడూ లేని విధంగా కూటమికి బ్రహ్మాండమైన మెజారిటీ దక్కింది. ఇక 2014 నాటి బాబు అయితే హామీలను ఏ 2028లోనో అమలు చేసేవారు. కానీ ఇపుడు బాబు మారిపోయారు కాబట్టి 2025లోనే అమలుకు సిద్ధపడిపోయారు. దాంతో సూపర్ సిక్స్ లో ఒకటి రెండు తప్పించి చాలా జనాలకు చేరాయి.

**ఫ్రీ బస్సుతో రెడీ :** ఇక చంద్రబాబు ఆగస్ట్ 15న ఉచిత బస్సు పథకాన్ని ఏపీలో ప్రారంభించారు. దీని వల్ల మహిళలకు ఫ్రీగా బస్సెక్కే చాన్స్ దక్కింది. దీని ఫలితంగా ఆటో కార్మికులకు ఉపాధి పోయింది. వారి ఆటోల వైపు ఎవరూ తొంగి చూడడం లేదు. దాంతో వారు రోడ్డెక్కారు. అంతే కూటమి ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ఏటా 15 వేల రూపాయలు అటూ పథకాన్ని ప్రకటించింది. దానిని శనివారం ఘనంగా ప్రారంభిస్తున్నారు.

**భారీగానే ఖర్చు :** ఈ పథకానికి ఏటా అయ్యే ఖర్చు 435 కోట్ల రూపాయలుగా తెలుస్తోంది. అదే విధంగా ఈ పథకం ద్వారా 2 లక్షల 90 వేల మంది లబ్దిదారులకు మేలు జరగనుంది. ప్రతీ అకౌంట్ లో 15 వేల రూపాయలు ఈ పథకం కింద వేస్తారు అది ఆయా ఆటో కార్మికుల అకౌంట్లో డబ్బులుగా జమ చేయనున్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకంగా దీనిని కూటమి ప్రభుత్వం ముందుకు తెచ్చింది.

## పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ పిరామల్ ఫైనాన్స్ లిమిటెడ్, గుడివాడ బ్రాంచి వారి సంజాయిషీ ప్రకారము యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. కృష్ణాజిల్లా, గుడివాడ టౌన్, పంచవటికాలనీ, డోర్.నెం. 1-20-24 వాస్తవ్యులైన ఖాన్ సుభాన్‌ఖాన్ తండ్రి : ఉస్మాన్‌ఖాన్ గారు లోన్ నిమిత్తమై నాక్లయింట్ పిరామల్ ఫైనాన్స్ లిమిటెడ్ గుడివాడ బ్రాంచి వారిని సంప్రదించగా అందుకువారు అంగీకరించి లోను నిమిత్తం వారికి సమర్పించిన ఆస్థి పత్రములు రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ నెం. 4739/2025 of S.R.O. గుడివాడ తేదీ 04.06.2025 మరియు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4986/2023 of S.R.O. గుడివాడ తేదీ 24.04.2023 వీటికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ 1 రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 147/2015 of S.R.O. గుడివాడ తేదీ 08.01.2015 (ఫోటోకాపి). 2 రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్-కమ్-జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నెం. 6808/2014 of S.R.O. గుడివాడ తేదీ 04.12.2014 (ఫోటోకాపీ) మరియు 3. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 814/1992 of S.R.O. గుడివాడ తేదీ. 24.03.1992 (ఫోటోకాపీ) పరిశీలించగా సదరు లింక్ డాక్యుమెంట్స్ వారివద్ద లేని కారణంగా (పొగొట్టుకొన్నందున) వాటి ఒరిజినల్స్ పరిశీలించడానికి వీలు కానందున పైన పేర్కొనబడిన రెండు ఒరిజనల్ డాక్యుమెంట్స్ మరియు లింక్ డాక్యుమెంట్స్ (ఫోటో కాపీలు మూడు) లతో వాటికి సంబంధించిన న్యాయపరిశీలనకు అనుగుణంగా నా క్లయింటు లోను యివ్వడానికి సిద్ధంగా ఉన్నందున ఈ లింక్ డాక్యుమెంట్స్ 1. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 147/2015 of S.R.O. గుడివాడ తేదీ 08.01.2015 (ఫోటో కాపీ) 2. రిజిస్టర్డ్ అగ్రిమెంట్-కమ్-జనరల్ పవర్‌ఆఫ్ అటార్నీ నెం.6808/2014 of S.R.O. గుడివాడ తేదీ 04.12.2014 (ఫోటో కాపీ) మరియు 3. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 814/1992 of S.R.O. గుడివాడ తేదీ 24.03.1992 (ఫోటోకాపీ) లపై ఎవరికైనను ఏ విధమైన అభ్యంతరములు ఉండి ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింట్‌కు గానీ యీ నోటీసు ప్రచురణ అయిన వారం రోజుల లోపు తెలియజేయగలరు. లేనిచో సదరు డాక్యుమెంట్స్‌పై ఎవరికైననూ, ఏ రకమైన అభ్యంతరములు లేవని నాక్లయింట్ భావించి తదుపరి ట్రాన్స్‌క్షన్‌ను సదరు ఖాన్ సుభాన్ ఖాన్ గారితో నడుపుకొనగలరని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

**U.V.SUBRAHMANYESWARA RAO**
Advocate
M I.G-37, 2nd Floor, A P H B New Colony, Machilipatnam -521002.
Cell No. 9393912361 .


# ఆటో డ్రైవర్లు దసరా సంతోషం నేడే..

- శ్రమజీవులకు గౌరవం, స్వవలంబనకు మరింత ప్రోత్సాహం.
- ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లుకు ఏడాదికి రూ 15 వేలు ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకోవాలి.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...





**ఏలూరు/ నూజివీడు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** నూజివీడులో శనివారం సాయంత్రం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి ఖాకీ డ్రస్ ధరించి , పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి సభాస్థలికి భారీ ఎత్తున ఆటోలతో ర్యాలీ, ఆటోను స్వయంగా నడిపి సభాస్థలిగా చేరుకున్న మంత్రి పార్థసారథి. మంగళహారతులతో ఘన స్వాగతం పలికి మంత్రి నుదుటన మహిళలు కుంకుమ తిలకందిద్దారు. నూజివీడులోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుకవైపుగల నందనంతోటలో ఏర్పాటు చేసిన "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఆటో డ్రైవర్లు సన్మానం చేసి, నూజివీడు నియోజవర్గం 1996 మందికి రూ 2.99 కోట్లు నమూనా చెక్కును ఆటో డ్రైవర్లకు మంత్రి కొలుసు పార్థసారథి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రం, ప్రతి నియోజకవర్గం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఒక పండుగ వాతావరణంలో జరిగాయని, ప్రతి ఆటో డ్రైవరు ఇంటికి వెలుగులు నింపాయని అన్నారు. గత ప్రభుత్వం 10 వేలు చొప్పున 2.30 లక్షలు మందికి రూ 230 కోట్లు మాత్రమే ఇచ్చారని, మన ప్రజా ప్రభుత్వం 15 వేలు చొప్పున 2.91 లక్షలు మందికి రూ 436 కోట్లు అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందని, ఎన్నికల్లో ఇవ్వని హామీలు కూడా నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని క్రొత్తపథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. దీపం పథకం -2 ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఏడాదికి ఉచితంగా మూడు గ్యాసు సిలిండర్లు ఇస్తున్నామన్నారు. దీనివలన ఒక ఏడాదికి 2,500 కోట్లు అదనపు భారమని అయినా కూడా ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న ఒక మంచి కార్యక్రమం అన్నారు. సమాజాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి, నిరుపేదలను ఆదుకో వాలని అన్నారు. స్త్రీశక్తి పథకం రాష్ట్రంలో 1 కోటి 85 వేలు మంది మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఉచితంగా ప్రయాణాలు చేస్తున్నారని తెలిపారు. తల్లికి వందనం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి రూ 15 వేలు చొప్పున అందిస్తున్నామని అన్నారు. ఆటో డ్రైవర్ల గ్రీన్ టాక్స్ నుండి వెసులుబాటు కల్పించి ఆదుకున్నామన్నారు. తక్కువ సమయంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం విజయవంతం చేసిందని, ఎక్కడ యినా ఒకటి లేక రెండు అర్హులు ఉంటే సంబంధిత ధృపత్రాలతో సచివాలయంలో నమోదు చేసుకోవాలని, వారికి కూడా తప్పనిసరిగా లబ్ధిని అందజేస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందేనని, పథకం వల్ల నష్టంవాటిల్లు తోందని డ్రైవర్లు చెప్పడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో వారికి రూ 15 వేలు ఆర్థిక సాయం అందిస్తామని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని లాంఛనంగా ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించారని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సూపర్ జిఎస్టి ప్రకటించారని దీనివలన ఆటో డ్రైవర్ల సోదరులకు క్రొత్త ఆటో కొనుగోలు చేసుకుంటే రూ 24 వేలు వరకు తగ్గుతుందని, అలాగే స్పేర్ పార్ట్స్ , కుటుంబ అవసరాలకు ఏది కొనుగోలు చేసినా జీఎస్టీ ద్వారా మనకు కొంత ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, విజయవాడ ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, జెడ్పీ సిఇవో యం.శ్రీహరి, ఉప రవాణా కమీషనరు కరీం, కమర్షియల్ టాక్స్ సహాయ కమీషనరు శ్రీనివాసరావు మండల వివిధ శాఖల అధికారులు, యంపిపి ఆరేపల్లి శిరీష, పురపాలక సంఘం వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, పురపాలక సంఘం కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# వాహన మిత్ర పథకం ప్రారంభోత్సవం




**తిరువూరు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఆటో డ్రైవర్స్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్థికంగా నష్టపోయిన ఆటో డ్రైవర్స్ కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన చేసి విజయదశమి పండుగ పరిష్కరించుకొని ఆటో డ్రైవర్స్ ప్రతి ఒక్కరు ఎకౌంట్లో పదిహేను వేల రూపాయలు అందించాలని ఆయన మా కుటుంబాల కొరకుఆలోచన చేయటం మాకు మా కుటుంబాలకు సంతోషంగా ఉందని ఆటో వర్కర్ తెలియజేశారు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఆటో వర్కర్స్ పాలాభిషేకం చేశారు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన వాహన మిత్ర కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవో మాధురి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆటో డ్రైవర్స్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ సంక్షేమ పథకాల అందించటం ఆయన సుపరిపాలనకు నిదర్శనం అని ఆర్డీవో తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే మనోజ ఇన్స్పెక్టర్ మున్సిపల్ చైర్మన్ నిర్మల కౌన్సిలర్ హుస్సేన్ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పర్వతం శ్రీనివాసరావు టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# టాటా బాయ్ బాయ్ చెప్పిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి



**విస్సన్నపేట,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పద్మశాలి వీధిలో శ్రీ కనకదుర్గమ్మ తల్లి నిమజ్జన కార్యక్రమానికి భారీ ఊరేగింపుతో పద్మశాలి కుటుంబాలు తరలివెళ్ళాయి . పద్మశాలి ఆడపడుచులు కుల బాంధవులు బతుకమ్మ ఆటపాటలు పూజలు యువత కోలాటం డీజే సౌండ్స్ మధ్య లయబద్ధ నృత్యాలు నాభూతో నభవిష్యతి అన్న చందంగా నైననందకరంగా భారీ ఊరేగింపు నిర్వహించారు.

# వరద ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం (పి.ఐ.బి.),అక్టోబరు 4 (వార్తాప్రభ) :** కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు శ్రీకాకుళం జిల్లా లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. హిరమండలం మండలంలోని తుంగతంపర గ్రామంలో గండి పడిన ప్రదేశాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అక్కడ సాగు భూములు, రహదారులు, మరియు ప్రజల ఇబ్బందులను వివరంగా తెలుసుకున్నారు. పంట నష్టంపై స్పష్టమైన నివేదికలు తయారుచేయాలని, పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులతో సమావేశమై ఇబ్బందికి గల కారణాలను సమీక్షించారు. పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. నది పరివాహక ప్రాంతాల్లో గట్లు బలహీనంగా ఉన్న చోట వాటిని పటిష్ఠం చేయాలని సూచించారు. గ్రామస్థులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలను సమయానుకూలంగా చేపడతామని భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లప్పుడు ప్రజా సేవకై నిమగ్నమై ఉన్నాయని, విపత్తుల సమయంలో అవసరమైన సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన అందజేస్తామని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, టీడీపీ నాయకులు మామిడి సాయి గణేష్, అరవల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనిగండ్ల పాడు గ్రామ వై.ఎస్.ఆర్. పార్టీ అధ్యక్షులు గా ఉన్నం శ్రీనివాస్ రావు



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షునిగా ఉన్నం శ్రీనివాసరావు ని నియమించడం జరిగినది., ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట సమన్వయకర్త శ్రీ తన్నీరు నాగేశ్వరావు అలాగే మండల పార్టీ అధ్యక్షులు పొన్నంకోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ జ్యోతి బ్రహ్మం,మాజీ సొసైటీ అధ్యక్షులు పిడికిటి వెంకట కోటేశ్వరరావు మరియు గ్రామ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాధారణ విద్యార్థులను అసాధారణంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

- పెద్దాపురంలో శ్రీ అగస్త్య సిఓ స్కూల్
- బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తనయుడు రంగనాగ్, రాజా సూరిబాబురాజు





**పెద్దాపురం,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** పాఠశాల, కళాశాలలను స్థాపించిన అనతికాలంలోనే ఉభయగోదావరి జిల్లాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ అగస్త్య విద్యాసంస్థలు ద్వారా పెద్దాపురం, సామర్లకోట పట్టణాలలోని విద్యార్థులకు కాన్సప్ట్ ఓరియంటేషన్ (సిఓ)ను మరింత దగ్గర చేసేందుకు గాను పెద్దాపురంలో తన ఐదవ బ్రాంచ్ ను ప్రారంభిస్తుంది.విజయ దశమిని పురస్కరించుకుని పెద్దాపురం అయోధ్యనగర్‌లో ప్రారంభించనున్న శ్రీ అగస్త్య పాఠశాల బ్రాంచికు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్,పెద్దాపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ ,టిడిపి పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా సూరిబాబు రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రంగనాగ్ మాట్లాడుతూ కాకినాడలో నాలుగు బ్రాంచిలతో మూడు సంవత్సరాలలోనే ఐఐటి, ఎన్ఐటి, ఈఏపీసెట్‌లతో పాటు నీట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన శ్రీ అగస్త్య పెద్దాపురంలో ప్రారంభం కానుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీ అగస్త్య పెద్దాపురం బ్రాంచి విజయవంతంగా ముందుకు సాగి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథి రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు సైతం ఐఐటి,నీట్‌లలో విజయం సాధించేలా కాన్సప్ట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను అవలంభించడం ద్వారా ఈ ఉత్తమ ఫలితాల సాధనకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఆత్మవిశ్వాసం పెంచే మెంటారింగ్ సిస్టమ్‌తో పాటు ఆడియో విజువల్ ద్వారా ఇంటరాక్టివ్ బోర్డుపై బోధన నూతన బోధనా విధానానికి నాందిగా నిలుస్తుందన్నారు. శ్రీ అగస్త్య విద్యాసంస్థల ఛైర్మన్ , కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) మాట్లాడుతూ ఈ బ్రాంచిలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల రామకృష్ణ, పెద్దాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొయిళ్ల కృష్ణమూర్తి, శ్రీ అగస్త్య విద్యాసంస్థల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలలో వచ్చే మార్పు సమాజంలో వారికి మంచి గుర్తింపునిస్తుంది

- అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ డా తిప్పారెడ్డి
- తిరుపతి సిటీ చాంబర్ ఆధ్వర్యంలో సబ్ జైల్లో ఘనంగా గాంధీ జయంతోత్సవం మరియు ఖైదీల సంక్షేమ దినోత్సవం





**తిరుపతి,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 156వ జయంతి మరియు ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా తిరుపతి సబ్ జైలులో 1228వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి, ఎలైట్ హాస్పిటల్స్ ఛైర్మన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొడూరు బాలసుబ్రహ్మణ్యం మరియు ఆంధ్రప్రదేశ్ గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కె.వి.సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, వ్యవస్థాపక కార్యదర్శి వై.ఎస్.షణ్ముగం యాదవ్ మరియు సభ్యులు పూసల కరుణానిధి, ప్రొఫెసర్ స్టాన్లీ జయకుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులు డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ ఖైదీల సంక్షేమం అనేది సమాజంలో చాలా ముఖ్యమైన అంశం. ఖైదీలు తమ జీవితంలో తీసుకున్న కొన్ని చెడు నిర్ణయాల కారణంగా ఇక్కడికి వచ్చారు. కానీ ఇది వారి జీవితానికి ముగింపు కాదు. జైలు శిక్ష అనుభవించే ఈ సమయంలో మీరు మీ ఆలోచనలను మార్చుకోవాలి. సమాజంలో మంచి పౌరులుగా మారడానికి సంకల్పం తీసుకోవాలి. భవిష్యత్తులో మీరు నేరాలకు దూరంగా ఉంటూ, మీ కుటుంబానికి మరియు సమాజానికి ఉపయోగపడే జీవితం గడపాలి. పశ్చాత్తాపం, ఆత్మ పరిశీలన ద్వారానే మార్పు సాధ్యం. మీలో వచ్చిన మార్పు, సమాజంలో మీకు ఒక మంచి గుర్తింపును తీసుకొస్తుంది అని తెలిపారు. డాక్టర్ కొడూరు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితం, త్యాగం మనందరికీ స్ఫూర్తి. అహింస, సత్యం అనే రెండు ఆయుధాలతో ఆయన మన దేశానికి స్వాతంత్ర్యం సాధించారు. స్వతంత్ర భారతదేశంలో ఆయన కలలుగన్న ఆదర్శాలు, విలువలు మనం తప్పకుండా పాటించాలి. గాంధీ గారు ఆ రోజుల్లోనే ఖైదీల సంక్షేమం గురించి ఆలోచించారనీ,ఖైదీలను కేవలం నేరస్తులుగా చూడకుండా, వారిని సన్మార్గంలో నడిపించి సమాజానికి ఉపయోగపడేలా చేయడం మన అందరి బాధ్యత అన్నారు. మీరు తిరిగి ఇంటికి వెళ్ళినప్పుడు, గాంధీ గారి ఆదర్శాలను గుర్తుపెట్టుకొని, శాంతియుతమైన జీవితాన్ని గడపాలని ఖైదీలకు తెలియచేశారు. కె.వి.సత్యనారాయణ మాట్లాడుతూ కుటుంబం అంటే కేవలం నలుగురు కలిసి ఉండటం కాదనీ,అది ఒక గొప్ప బలం. మీ చర్యల వల్ల మీ కుటుంబ సభ్యులు పడే కష్టాలు, అవమానాలను గుర్తుంచుకోండనీ సూచించారు.మీరు జైలులో ఉన్నప్పుడు వారు పడే బాధ వర్ణించలేనిది. బయట మీరు ఎలాంటి జీవితం గడుపుతున్నారోనని వారు ఎప్పుడూ ఆందోళన చెందుతారన్నారు. నేరస్తులు నేర ప్రపంచం నుండి పూర్తిగా దూరంగా ఉండి, మీ కుటుంబానికి అండగా నిలబడాలన్నారు. వారి సంతోషమే మీ జీవితంలో అసలైన విజయమని, మంచి మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా మీరు మీ కుటుంబానికి భద్రత, గౌరవం తీసుకురాగలరని అన్నారు. తిరుపతి సబ్ జైలు సూపరింటెండెంట్ రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, జైలులో ఖైదీల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. "ఖైదీలు కూడా సమాజంలో భాగమే. వారిలో పరివర్తన తీసుకురావడమే మా ప్రధాన లక్ష్యం. ఇందుకోసం మేము జైలులో వివిధ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఖైదీలకు వృత్తి నైపుణ్య శిక్షణ, విద్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలను అందిస్తున్నాం. ఇవి వారిని నైతికంగా, మానసికంగా బలోపేతం చేస్తాయి. శిక్ష పూర్తయ్యాక సమాజంలో తిరిగి కలిసిపోయి గౌరవప్రదమైన జీవితం గడిపేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్ష్య, కార్యదర్శులు ఆయుబుఖాన్ మరియు షణ్ముగం యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్ష, కార్యదర్శులు మరియు సభ్యులు ఖైదీలకు స్వీట్లు, పలహారాలు పంపిణీ చేసి సబ్ జైలు సూపరింటెండెంట్ కి షణ్ముగం యాదవ్ మానవ హక్కులపై రచించిన 'ఎకోస్ ఆఫ్ జస్టిస్' పుస్తక ప్రతులను అందచేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన జైలు అధికారులకు తిరుపతి సిటీ ఛాంబర్ కృతజ్ఞతలు తెలియజేసింది.

# శ్రమ జీవులకు గౌరవం స్వాలంబనకు ప్రోత్సాహం

## -ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం





**విస్సన్నపేట,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** నవ్యాంధ్రలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరపురాని మధురమైన మరువరాని మహోన్నత వరం ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అని రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు అలియాస్ బద్దె అన్నారు. ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ తదితర వాహనాల లబ్ధిదారుల ఖాతాలో 2 98 6 69 మందికి 436 కోట్లు రూపాయలు జమ కావటం గొప్ప వరమన్నారు. గాంధీ బొమ్మ సెంటర్ నుండి కూటమి పెద్దలు నాయకులు యువత ఆటో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ లో కూటమి ప్రభుత్వ సారధులకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను ) , కలగార లక్ష్మీపురం సీనియర్ టిడిపి నాయకులు వల్లభనేని వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ భాస్కరరావు చెరువు కమిటీ అధ్యక్షుడు చెన్నారావు, విసన్నపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ , జివిఆర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు, తిరువూరు ఏఎంసి డైరెక్టర్ పి రాంబాబు, జిల్లా నాయకులు ఆకులజిల్లా రాధాకృష్ణ, విస్సన్నపేట సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్,బీసీ నాయకులు నారాయణ జనసేన మండల పార్టీ అధ్యక్షులు యాసీన్, అడపా శ్రీనివాస నాయుడు, రామిశెట్టి బ్రదర్స్ బిజెపి టిడిపి నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి - జిల్లా జడ్జి జి .గోపి




**నందిగామ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నందిగామ సబ్ జైల్ ను జిల్లా జడ్జి జి గోపి సందర్శించారు. జైలు పరిసర ప్రాంతమును తనిఖీ చేసి ఖైదీల వివరాలు వారికి అందుతున్న సౌకర్యాలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.అదేవిధంగా స్వేచ్ఛ జీవితంలోకి రావాలి. ఈ విషయంలో జిల్లా సేవాధికారి సంస్థ మరియు మండల న్యాయ సేవాధికారం సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య, సీనియర్ సివిల్ జడ్జి వి సత్యలక్ష్మీ ప్రసన్న, జూనియర్ సివిల్ జడ్జిలు షేక్ రియాజ్,జి.వందన,లీగల్ ఎయిడ్ న్యాయవాది షేక్ ఆజాద్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ దహనం

## - ప్రజాస్వామ్య విలువలపై దాడి : డా. సమాధి నాగరాజు



**తిరుపతి,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** చిత్తూరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేయడం అత్యంత సిగ్గుచేటు, అమానవీయ చర్యగా నేషనల్ మెంబర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మరియు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డా. సమాధి నాగరాజు ఖండించారు. అంబేద్కర్ కేవలం అణచివేతకు గురైన వర్గాల నాయకుడు మాత్రమే కాదనీ,భారత రాజ్యాంగ నిర్మాత అని గుర్తుచేశారు. ఆయన విగ్రహాన్ని అపవిత్రం చేయడం అంటే భారత గణతంత్ర ఆత్మపై దాడి చేయడమేనని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "విగ్రహాన్ని తగలబెట్టిన జ్వాలలు అంబేద్కర్ ఆదర్శాలను తగలబెట్టలేవనీ,ఆయన చూపిన న్యాయం, సమానత్వం, సోదరభావ మార్గం భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అవుతుంది" అని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ మన దేశానికి ఇచ్చిన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సోదరభావ స్ఫూర్తిని కాపాడడంలో అందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

# అక్టోబర్ 7న జరిగే ఉపాధ్యాయ ఉద్యమంకు సంపూర్ణ మద్దతు

- ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి కి డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి



**అనంతపురం,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఉద్యోగ,ఉపాధ్యాయ ఉద్యమాలకు, వారి సమస్యల పరిష్కారం కోసం, నిరంతర పోరాటాలకు, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి అండగా ఉంటుందనీ రిజర్వేషన్ల పరిరక్షణ పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు యాదవ్ అన్నారు. రాష్టంలో ఉద్యోగ,ఉపాధ్యాయుల న్యాయ మైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని, ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న డి.ఏ.బకాయిలను వెంటనే చెల్లించాలని, పిఆర్సి ని ప్రకటించాలని, రాష్ట్రము లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలనీ, ప్రతి నెల వారికీ వేతనాలు ఇవ్వాలని, ఇలా అనేక అంశాల పైన అక్టోబర్ 7 న విజయవాడ లో ఉపాధ్యాయ ఉద్యమ కార్యాచరణ వేదిక ప్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమంకు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మరియు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతూ ప్రకటిస్తూ, సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాలకు అన్ని విధాలుగా సహాయ సహకారం అందిస్తా మని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డా. పోతుల నాగరాజు డిమాండ్ చేస్తున్నారు. మని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డా. పోతుల నాగరాజు డిమాండ్ చేస్తున్నారు.

# ఖండాతరాల వైద్య విద్య శిక్షణకు వారధి మన కెవిఆర్ అకాడమీ ఓవర్సీస్




**విస్సన్నపేట,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాలలో బైపిసి పూర్తి చేసుకుని నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో తక్కువ మార్కులు చేయని బాధపడుతున్న వారికి విదేశాలలో ఎంబిబిఎస్ చేసేందుకు కె.వి.ఆర్ అకాడమీ ఓవర్సీస్ వారిదిగా ఉన్నదని కె.వి.ఆర్ తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్యాన్ని అందించేందుకు ఎంబీఎస్ డాక్టర్ కావాలన్న కళల సహకారం కొరకు ప్రభుత్వం గుర్తింపు పొందిన మెడికల్ కళాశాలలో సీట్ సాధించేందుకు అందుబాటులో తాము ఉన్నామని కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ అధినేత కే వెంకటేశ్వరరావు చెప్పారు. ఇండియన్ ఫుడ్ మరియు హాస్టల్ సౌకర్యం సులభమైన అడ్మిషన్ ప్రక్రియ ఇండియాలో జరిగే పరీక్షలకు ఓవర్సీస్ లోనే కోచింగ్ ఇవ్వబడునని ఎడ్యుకేషన్ రుణాలు ఇప్పించడం జరుగుతుందని ఇన్స్టాల్మెంట్ లో కూడా ఫీజులు చెల్లించవచ్చని చదువుకునేందుకు వెళ్లేందుకు వీసా తదితర సేవలు కూడా అందిస్తామన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన వారికి సన్మానం



**విస్సన్నపేట,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** స్థానిక మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు సాధించినందుకు మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఘన సన్మానం నిర్వహించారు.

# ప్రజలతో మమేకం.. అమాత్యులు, జిల్లా కలెక్టర్ ఆటో డ్రైవర్లుగా మారిన స్ఫూర్తిదాయక దృశ్యం!

- ఆటో నడిపిన వర్మ, నాగరాణి
- ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం





**భీమవరం,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** భీమవరం మున్సిపల్ కార్యాలయంలో "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమాన్ని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 8,489 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.12.73 కోట్లు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మరియు జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల తరఫున ఆటో యూనియన్ ప్రతినిధులకు నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆటో డ్రైవర్ యూనిఫాంలు ధరించి స్వయంగా ఆటో నడిపారు. ఈ దృశ్యం చూసి పాల్గొన్న వారంతా చప్పట్లు కొడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ చర్య ఆటో డ్రైవర్ల పట్ల ప్రభుత్వానికున్న ఆప్యాయతను, మద్దతును ప్రతిబింబించింది. అదే సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని డిజిటల్ స్క్రీన్లపై ప్రజలు వీక్షించారు. తొలుత ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు భీమవరం పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన 200 ఆటోల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభం చేశారు. కార్యక్రమంలో జిల్లా, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్, సేవాతత్పరులు ఉప్పరి శేఖర్ సగర కు డాక్టరేట్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 4 (వార్తాప్రభ):**విద్యార్థి దశ నుంచి ఎబివిపి,ఆర్.ఎస్.ఎస్ లో నేర్చుకున్న క్రమశిక్షణ,కార్యదీక్ష,జర్నలిస్ట్ గా 25 సంవత్సరాల ప్రయాణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, జార్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి.యు.డబ్ల్యూ.జే) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా,తన తల్లిదండ్రుల పేరుమీద నెలకొల్పిన బుచ్చమ్మోళ్ళ వెంకటమ్మ పరమయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గా పేద విద్యార్థులకు చేసిన సేవలు,తెలంగాణ సగర కులాన్ని జాగృతం చేయడంలో గత 11 సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను గుర్తించి అమెరిక క్యాలీపోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసింది. దేశ రాజధాని ఢిల్లీ నోయిడా మయూరి విహార్ లోని హెూటల్ హాలిడే ఇన్ లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర కు సగర సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లాల నాయకులు,బీసీ సంఘం నాయకులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## ఆయుష్ కోర్సుల దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్ ,అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం (కేఎన్ఆర్ యూహెచ్ఎస్) అండర్ గ్రాడ్యుయేట్ ఆయుష్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును పొడిగించింది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ అనుబంధ కళాశాలల్లోని బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీయూఎంఎస్, బీఎన్ వైఎస్ కోర్సుల్లో స్టేట్ కోటా కింద, ప్రైవేట్ హెూమియోపతి కళాశాలల్లోని బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ఆల్ ఇండియా కోటా కింద ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ అవకాశం కల్పించారు. యూనివర్సిటీ గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం చివరి తేదీ గత నెల 29 కాగా.. ఇప్పుడు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల గడువును అక్టోబర్ 8 రాత్రి 11:30 గంటల వరకు పొడిగించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటించారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రాష్టంలో మద్యం షాపులకు 447 దరఖాస్తులు

**హైదరాబాద్ ,అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న నూతన మద్యం దుకాణాలకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఇటీవల నోఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. మద్యం దుకాణాలకు సంబంధించిన దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుంచి స్వీకరిస్తున్నారు. శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 447 దరఖాస్తులు వచ్చినట్లుగా ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. సోమవారం నుంచి అప్లికేషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. మేడ్చల్ యూనిట్ పరిధిలో ఉన్న 118 మద్యం దుకాణాలకు 20 అప్లికేషన్లు వచ్చాయి. అక్టోబరు 18 వరకు స్వీకరణకు గడువు ముగుస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు నిర్వహకుల ఎంపిక అక్టోబర్ 23న లాటరీ పద్ధతిలో చేపట్టనున్నారు. దరఖాస్తు ఫారంతో పాటు రూ.3 లక్షల డీడీ, లేదా రూ. 3 లక్షలు చలాన్ రూపంలో చెల్లించిన రశీదు జతపరచాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొన్నారు. 2,620 మద్యం దుకాణాల్లో గౌడ కులస్థులకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం ఎస్టీలకు 5 శాతంగా రిజర్వేషన్లు కేటాయించారు. డీడీలు, చలాన్లను డీపీఓ (జిల్లా ప్రొహిబిషనర్ అండ్ ఎక్సైజ్ అధికారి) పేరున తీయాల్సి ఉంటుందని తెలిపారు. రిజర్వేషన్లు, దరఖాస్తు గైడ్లైన్స్ వివరాలను tgbcl.telangana.gov.in అధికారిక వెబ్సైట్లో పొందుపరచినట్లుగా ఎక్సైజ్ శాఖ తెలిపింది.

## "స్థానిక ఎన్నికల్లో యువత పోటీ చెయ్యాలి".

**తెలుగు రాష్టాల యువత అధ్యక్షులు కాలపు రెడ్డి సాయిబాబా.**



**ఎల్బీనగర్ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు కాలపు రెడ్డి సాయిబాబా, ఫీజు బకాయిల కారణంగా 14 లక్షల మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున అభ్యర్థులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఫీజులు చెల్లించకపోవడం, సర్టిఫికెట్లు రాకపోవడం కారణంగా విద్యార్థులు ఉద్యోగాలు, విదేశాల చదువులు కోల్పోతున్నారు. యువత ముందే పోటీ చేయడం ద్వారా అధికారులు సమాధానం చెప్పేలా చేయవచ్చని సూచించారు.

# వచ్చే వారంలో హౌసింగ్ బోర్డు భూముల విక్రయాలు

- చింతల్ లో బహిరంగ వేలం ద్వారా విక్రయాలు
- కెపిహెచ్ బి, రావిర్యాల లోని భూములకు ఇ-వేలం

**హైదరాబాద్ ,అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో అక్టోబరు 6 వ తేదీ (సోమవారం) నుంచి జిహెచ్ ఎంసి పరిధితో సహా పలు పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఖాళీ ప్లాట్ల విక్రయాలు జరగనున్నాయి. సోమవారం నాడు నగరంలోని చింతల్, నిజాంపేట బాచుపల్లి ప్రాంతంలో ఉన్న 22 రెసిడెన్షియల్ ప్లాట్లు ను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ను గత నెల 15 తేదీన జారీ చేశారు. చింతల్ ప్రాంతంలో 18 ఎంఐజి, హెచ్ ఐజి ప్లాట్లు , నిజాం పేట బాచుపల్లిలో 4 ప్లాట్లు ను బహిరంగ వేలం వేయనున్నారు. ఇటీవల కెపిహెచ్ బి కాలనీ ప్రాంతంలో హౌసింగ్ బోర్డు పలు దఫాలుగా నిర్వహించిన భూముల విక్రయాల్లో ఎకరా భూమి సుమారు 70 కోట్లకు ఇ-వేలం ద్వారా విక్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కెపిహెచ్ బి కాలనీలో నాలుగు కమర్షియల్ ప్లాట్లను అక్టోబర్ 7, 8 వ తేదీల్లో ఇ-వేలం ప్రక్రియ ద్వారా విక్రయించనున్నారు. ఫేజ్ 1 మరియు 2 పరిధిలో ఉన్న 6549 చదరపు గజాలతో పాటు, 2420 చ.గజాలు, 2397 చ. గజాలు, 726చ. గజాల విస్తీర్ణంలోని ప్లాట్ లకు మంగళవారం నాడు ఇ-వేలం నిర్వహిస్తున్నారు. అలాగే నాంపల్లి ప్రాంతంలోని 1148 చదరపు గజాల కమర్షియల్ ప్లాట్ ను కూడా 8 వ తేదీన ఇ-వేలం ద్వారానే విక్రయిస్తున్నట్లుగా హౌసింగ్ బోర్డు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు అక్టోబరు 9, 10 వ తేదీల్లో చింతల్ లోని 10,890 చదరపు గజాల కమర్షియల్ భూమి, మహేశ్వరం మండలంలోని రావిర్యాల ప్రాంతంలోని 13,503 చ.గ.లు, 5,953.20 చ.గ.లు, 3,630 చ.గజాల విస్తీర్ణంలోని భూములను కూడా ఇ-వేలం ద్వారా విక్రయించనున్నారు. ఇవే కాకుండా వచ్చే పది రోజుల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని హౌసింగ్ బోర్డు ప్లాట్ల విక్రయానికి కూడా నోటిఫికేషన్ ఇచ్చారు. వీటిలో సంగారెడ్డి %-% సదాశివపేట లోని ప్లాట్లు, జోగులాంబ గద్వాల,నిజామాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన భూములు ఉన్నాయి. ఇందుకు సంబంధించి కొద్దిరోజుల క్రితమే వివిధ రకాల నోటిఫికేషన్లను హౌసింగ్ బోర్డు అధికారులు విడుదల చేశారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను నిబంధనలకు లోబడి నిర్వహించాలని, జిల్లాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాలలో ఎం పి టి సి, జెడ్ పి టి సి ఎన్నికల కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులను ఎస్. పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుండి ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాల ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని, ఎం పి టి సి, జెడ్ పి టి సి ఎన్నికలను జిల్లాలో 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు ఉన్నందున కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ ను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, తహసిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి



**ఆసిఫాబాద్ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ లో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ వర్ధంతి వేడుకలలో త్రాగునీరు, రవాణా, భోజన వసతి, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్యం కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ఆర్.టి.సి. అధికారులు వర్ధంతి వేడుకలకు వచ్చే ప్రజల కొరకు బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా సురక్షిత నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, ప్రజలకు వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వర్ధంతి కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజన వసతి కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రవాణాలు ఇబ్బందులు కలపకుండా రహదారి మరమ్మత్తులు చేపట్టాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమానికి బందోబస్తు కల్పించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.

# రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**వానాకాలం ధాన్యం కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**



**ఖమ్మం అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పత్తి, ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలుసన్నద్దతపై, కపాస్ కిసాన్ యాప్ పై శనివారం సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో జిల్లాకు సంబంధించి 2 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ఉందని అన్నారు. సన్న ధాన్యం కొనుగోలుతో పాటు 3 నుంచి 4 నెలల లోపు మిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.తూర్పారా పట్టిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన యంత్రాలను అందుబాటులో పెట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు.ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఏ.ఈ.ఓ. సర్టిఫై చేయాలని అన్నారు. ధాన్యం కోతలు క్రమ పద్ధతిలో జరిగేలా చూడాలని, హార్వెస్టర్ల పనితీరు సరిగా ఉండేలా ఏ.ఈ.ఓ. లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో అవసరమైన గన్ని బ్యాగులు వారికి కేటాయించిన మిల్లుల నుంచి తెచ్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. రైతులకు గన్ని బ్యాగులను ముందే ఇచ్చే పద్ధతి మారాలని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు అందుబాటులో పెట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు సులభతరం చేసే కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా మార్కెటింగ్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూలి బహిరంగ మార్కెట్ లో పత్తి ధర పడిపోతున్న నేపథ్యంలో కనీస మద్దతు ధర చెల్లించి సిసిఐ ద్వారా కొనుగోలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. నాణ్యమైన పత్తి పంట (8 శాతం తేమ) క్వింటాల్ 8110 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు. తేమ శాతం తగ్గుతూ ఉంటే మద్దతు ధర తగ్గుతుందని దీనిపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. పత్తి రైతులు మార్కెట్ కు వచ్చి ఇబ్బందులు పడకుండా ఇంటి వద్ద నుంచి స్లాట్ బుక్ చేసుకునే విధంగా కపాస్ కిసాన్ యాప్ లో సౌకర్యం కల్పించామని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలని తెలిపారు.అనంతరం మండలాల వారీగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి ఆదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పత్తి కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం. శ్రీలత, సంబంధిత అధికారులు, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు,తదితరులు పాల్గొన్నారు.



# తల్లి కూతురు కొడుకు మిస్సింగ్ కేసు నమోదు

**కామారెడ్డి అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈసాయిపేట గ్రామానికి చెందిన పల్లికొండ అనిత(30) తన కూతురు వర్షిత(13), కొడుకు శ్రీవర్షిత్(7)లతో కలిసి శుక్రవారం సాయంత్రం ఇంట్లో గొడవపడి వెళ్లిపోయారు. భర్త పల్లికొండ మహేష్ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరి ఆచూకీ తెలిసినవారు 8712686151 నంబర్ కు సమాచారం అందించాలని ఎస్ఐ అనిల్ కోరారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## ఆత్మీయ నేతకు దసరా శుభాకాంక్షలు....



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు తమ ఆత్మీయ నేత, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలని, చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

## శ్రీ దుర్గామాత నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ బి, చంద్రగిరి నగర్ లో శ్రీ శ్రీ దుర్గామాత నిమర్జన కార్యక్రమంలో శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారి నిమర్జనంలో ముఖ్యతిధిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీరామ్ నగర్ బి, చంద్రగిరి నగర్ లో వాసులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, దేవరాజ్, సురేందర్, జహంగీర్ భాయ్, నరసింహ, మూతి శ్రీనివాస్ యాదవ్, కావలి శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, సంతోష్, సతీష్, నరేందర్ రెడ్డి, నిర్మల్ కుమార్, వినీత్ రెడ్డి, పంచ నరేందర్, భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఐటి శాఖ మంత్రి కి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన**
## మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట యువ నాయకులు



**దుండిగల్, అక్టోబర్ 4, (వార్తాప్రభ) :** దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావ్, రాష్ట్ర యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి కలిసి ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటుందని, చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఐటి శాఖ మంత్రిని కలిసిన వారిలో ఆనంద్, సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, కుమార్ యాదవ్ లు ఉన్నారు.

## శిల్పారామం లో అలరించిన వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 4 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య గురువును రాగిణి ఇయర్ మరియు రక్షిత రఘునాధన్ శిష్య బృందం అమ్రితా,అనన్య,వైశిష్ట్య అనన్య అనూప్ శతాక్షి,అనివార్ధి,నక్షత్ర లు తమ ప్రదర్శనలో మల్లారి,తోదయమంగళం ,పుష్పాంజలి,అలరిపు, నటేశకౌతం,రామనవరన,సాధించని,అలరంలు కురియగా,సరస్వతి,భో శంభో, దశావతరం,తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.




# ఎడిటోరియల్

## పీఓకేను భారత్ స్వాధీనం చేసుకుంటుందా ?

పీఓకేలో ఇపుడు మంటలు చెలరేగుతున్నాయి. అక్కడ నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. అదే సమయంలో పాక్ సైన్యం ఆ నిరసనలను నిర్దాక్షిణ్యంగా అణచేస్తోంది. వెనక్కి తగ్గేది లేదని పీఓకేలో లో ఆందోళనకారులు స్పష్టం చేస్తున్నారు. ప్రాణాలు అయినా ఇస్తామని వారు తెగిస్తున్నారు. దాంతో పాక్ సైన్యం కూడా దూకుడు ప్రదర్శిస్తోంది. పీఓకేలో ప్రస్తుతం ఆరని చిచ్చుగా రగులుతోంది. హింసా కాండ ప్రబలిన నేపథ్యంలో పది మంది దాకా నిరసనకారులు మరణించారు అని అంటున్నారు పీఓకేలో లో హింసాకాండ పాక్ సైన్యం దారుణంగా వ్యవహరిస్తున్న తీరు మీద భారత్ తీవ్రంగానే స్పందిస్తోంది. ఇంతకంటే క్రూరత్వం ఉండదని భారత్ మండిపడుతోంది. పీఓకేని ఆనాడు చట్ట విరుద్ధంగా ఆక్రమించుకున్న పాక్ అక్కడ వనరులను దోచుకుంటూ స్థానిక ప్రజల నోట్లో మట్టి కొడుతోదని భారత్ విమర్శిస్తోంది ఫలితంగానే పీఓకేలో లో ఇపుడు నిరసనలు వినిపిస్తున్నారని అంటోంది. అయినా సరే ఆయుధాలతో తమ భయంకరమైన నైజంతో ఈ నిరసనలను ఆపాలని చూస్తున్నారని పాక్ మీద నిప్పులు చెరిగింది. ఇదిలా ఉంటే తమకు సంబంధించి 38 డిమాండ్లతో పీఓకేలో ఆందోళనకారులు ఉద్యమిస్తున్నారు. శుక్రవారం నాటికి వారి ఆందోళనలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. తమ డిమాండ్లను సాధిస్తామని వారు వీధుల్లోకి వచ్చి మరీ పోరాడుతున్నారు. మరో వైపు పాక్ ప్రభుత్వం అణచివేతనే నమ్ముకుంది. ఈ నిరసనలలో అధిక సంఖ్యలో పీఓకే ప్రజలు గాయపడ్డారు దీంతో అక్కడ రణ రంగంగా మారుతోంది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పాక్ వైఖరిని దుయ్యబెట్టారు. పీఓకేలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిరసనల వల్ల , అమాయక పౌరుల ప్రాణాలు పోతున్నాయని ఆయన అన్నారు. పాకిస్తాన్ సైన్యం అకృత్యాలకు పాల్పడుతోందని పాక్ బలగాల దౌర్జన్యాలపై వచ్చిన నివేదికలను తాము పరిగణలోకి తీసుకున్నట్లుగా తెలిపారు. పాక్ తన చట్ట విరుద్ధమైన కార్యక్రమాలను పీఓకేలో కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. మానవ హక్కుల ఉల్లంఘన అక్కడ సాగుతోందని దానికి పూర్తి బాధ్యత పాక్ దే అన్నారుపీఓకేలో నిరసనకారులు ప్రపంచం తమవైపు చూడాలని ఆదుకోవాలని కోరుతున్నారు. అయితే భారత్ మాత్రమే పక్కన ఉంది. గతంలో కూడా వారు భారత్ తమ పట్ల సానుకూలంగా ఉండాలని కోరారు. ఇపుడు ఏకంగా ఆందోళనలే జరుగుతున్నాయి. పాక్ ఎటూ వారి డిమాండ్లను పరిష్కరించదు. ఈ క్రమంలో భారత్ పీఓకే నిరసనకారుల పక్షం వహిస్తోంది. మరి ఇది మరింతగా ముందుకు సాగి భారత్ లో పీఓకేని విలీనం చేస్తారా అన్నది చర్చగా ఉంది. ఆపరేషన్ సింధూర్ టైం లోనే పీఓకే ప్రస్తావన ఎక్కువగా వచ్చింది. ఇపుడు అంతర్జాతీయ సమాజం కూడా ఆలోచించే విధంగా పీఓకేలో పాక్ దౌర్జన్యాలు ఉన్నాయని అంటున్నారు. అయితే పీఓకేకి సంఘీభావంతో భారత్ సరిపెడుతుందా ఏమైనా వ్యూహం ఉందా అన్నది చూడాల్సి ఉంది.

## గద్వాల సోమన్న "అంజూరపు చెట్టు" పుస్తకావిష్కరణ





**హైదరాబాద్, అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న విరచిత 79వ పుస్తకం"అంజూరపు చెట్టు" పుస్తకావిష్కరణ రవీంద్ర భారతి, హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ప్రముఖ వాగ్గేయకారుడు, సినీ గేయ రచయిత ఎం. ఎల్. సి డా. గోరేటి వెంకన్న,తెలంగాణ సాహిత్య తొలి చైర్మన్ డా. నందిని సిధారెడ్డి, విశ్రాంత అటవీ శాఖ అధికారి యన్. వి. రఘువీర్ ప్రతాప్, అవధాని భానుప్రకాష్ మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద పుస్తకావిష్కరణ జరగడం గమనార్హం, సువిశేషం. దీనిపాటు యన్. వి. రఘువీర్ ప్రతాప్ యశోభూషణం అభినందన సంచిక కూడా ఆవిష్కరించారు. అత్యల్ప కాల వ్యవధిలో 79 పుస్తకాలు ముద్రించి,పలు చోట్ల ఆవిష్కరించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న కవి గద్వాల సోమన్న విశేష కృషికిగాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, సాహిత్య ప్రముఖు లెందరో పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో జడ్జి శ్రీమతి సత్యలక్ష్మి ప్రసన్న



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 4( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి సన్నిధి లో శనివారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ సబ్ కోర్ట్ జడ్జి శ్రీమతి సత్య లక్ష్మీ ప్రసన్న గారు శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని పంచ హారతులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు అర్చకులు వేద పండితులు ఆలయ పురోహితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

# పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలి

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం, పాత ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, భగత్ సింగ్ నగర్ రోడ్డు, జీవీస్ రాజు రోడ్డు, అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకోట్లు సెంటర్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి సమస్యలు తెరత్తకుండా చూసుకోవాలని అన్నారు. సైడ్ డ్రైనలలో వ్యర్థాలు పేరుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అనధికార ఫ్లెక్సీలు తొలగించాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్డుపైన ఉంచకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం

**పశ్చిమ లో సంఘీభావం వ్యక్తం చేసిన ఆటో డ్రైవర్లు.**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆటో డ్రైవర్ల కోసం కూటమి ప్రభుత్వం "ఆటో డ్రైవర్ల సేవలో" అనే కొత్త పథకానికి శ్రీకారం చుట్టడంతో పశ్చిమ లోని ఆటో డ్రైవర్లు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంఘీభావం వ్యక్తం చేశారు .45 వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య ఆధ్వర్యంలో సితార ఆటో స్టాండ్,రంగా యూనియన్ ఆధ్వర్యంలో సితార సెంటర్ నుంచి చిట్టినగర్ సర్కిల్ వన్ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్లు సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య మాట్లాడుతూ ఇటీవల స్త్రీ శక్తి పథకం లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ఆర్థిక వెసులు బాటు కల్పించడానికి "ఆటో డ్రైవర్ల సేవలో" భాగంగా అర్హులైన డ్రైవర్లందరికి రూ 15000 వేల చొప్పున జమ చేసేందుకు సిద్ధమయ్యారన్నారు ఆటో డ్రైవర్లందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో ఆర్థిక ప్రగతిని సాధించిందని కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. సర్కిల్ వన్ కార్యాలయం లో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రజలందరూ వీక్షించడానికి వీలుగా చిట్టినగర్ సర్కిల్ వన్ కార్యాలయ ఆవరణలో స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఎ సీ(పీ) చంద్రశేఖర్, వెస్ట్ స్పెషల్ ఆఫీసర్ రవీంద్రరావు, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జీ వి ఎస్ ఎన్ మూర్తి , యంగ్ ప్రొఫెషనల్ కాకర్ల ప్రేమ్ దీప్, ఎన్డీఏ కూటమి నేతలు నాగోతి రామారావు, వేంపలి గౌరీ శంకర్, పత్సవ మల్లికార్జున,పోతినిడీ లోకేష్, బెవర మురళి సుజనా మిత్రా కోఆర్డినేటర్లు స్తానిక ప్రజలు పాల్గొని "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమాన్ని వీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు..

# మహిళలు నిలదొక్కుకునేందుకు అండగా ఉంటాం

**స్వర్ణలత అనే మహిళ ఆటోలో ప్రయాణించిన లోకేష్**

**మహిళల సమస్యలపై చొరవ చూపుతున్న లోకేష్ కు కృతజ్ఞతలు**







**అమరావతి: అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సుమారు 11.5 కి.మీ.లు ఆటోలో ప్రయాణించారు. ఉండవల్లి నివాసం నుంచి ప్రకాశం బ్యారేజి, వీఎంసి ఆఫీసు, కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, సీతంపేట గేటు, సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకొట్లు సెంటర్ మీదుగా మాకినేని బసవపున్నయ్య స్టేడియంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత అనే మహిళకు చెందిన ఆటోలో ప్రయాణించిన లోకేష్... ఆమెతో ముచ్చటిస్తూ కుటుంబ నేపథ్యం, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల వివరాలను వాకబు చేశారు. తాము విజయవాడ ఆటోనగర్ లో నివాసం ఉంటున్నామని, మహిళను అయినప్పటికీ తన భర్త నమ్మకంతో తనను ఈ వృత్తిలో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. 2014లో నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు శిక్షణ పొందానని, బాబు గారి చేతులమీదుగానే షి ఆటోలను మాకు అందజేశారని ఆమె తెలిపింది. తమ కుమార్తె సిఏ చదువుతోందని, కుమారుడు ఆర్మీలో చేరాలని ఆసక్తిగా కనబరుస్తున్నాడని చెప్పింది. ప్రస్తుతం పెట్రోలు ఖర్చులు పోను నెలకు పదివేల వరకు సంపాదిస్తున్నానని తెలిపింది. ఎక్కువగా తమ ఆటోలో మహిళలే ప్రయాణిస్తుంటారని చెప్పింది. మహిళల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడంలో మీరు చూపుతున్న చొరవకు హ్యాట్సాప్ అని లోకేష్ కు స్వర్ణలత కృతజ్ఞతలు తెలిపారు. ఆటోడ్రైవర్ సేవలో పథకం కింద ప్రభుత్వం రూ.15వేలు అందజేస్తున్నందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. భార్యాభర్తలిద్దరూ చెరొక పని చేసుకుంటే కుటుంబాన్ని సాఫీగా నడపవచ్చని చెప్పిన మంత్రి లోకేష్.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.

## డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ నిర్లక్ష్యం

**స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర " అంటే ఇదేనా**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):**స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించమంటూ ఆర్భాటాలు పలికే డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ తమ కళ్ళ ముందు ప్రధాన రహదారిపై ముళ్ళ పొదలను కనీసం తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. వీటిపిఎస్ కు వెళ్లే ప్రధాన రహదారి ముందు డివైడర్ పైన ఇష్టారాజ్యంగా పిచ్చి మొక్కలు పెరిగి పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. గ్రీనరీ ఎలాగో చేయరు కనీసం స్వచ్ఛాంధ్ర అయినా చేయాలని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు. వీటీపీఎస్ ఎలాగా స్పందించరు... మున్సిపల్ అధికారులైన స్పందించి ముళ్ళ పొదలు తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా యార్లగడ్డ పుట్టినరోజు వేడుకలు



**గన్నవరం,అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేసరపల్లి గ్రామంలో గన్నవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు 50 పుట్టినరోజు వేడుకలు అన్నే హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గ్రామంలో శివాలయం సెంటర్ లో కేకు కట్ చేసినారు అనంతరం ఆజంపూడి గ్రామంలో ఉన్న కేర్ %డ% షేర్ లో ఉన్న పిల్లలతో కేకు కట్ చేయించి అనంతరం పిల్లలకి బోజనాలు పెట్టినారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ





**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 4: (వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా చిట్టి నగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళాశ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. వివిధ రంగాలకు చెందిన అనేకమంది ప్రముఖులు దసరా రోజుల్లో విచ్చేసి వివిధ అలంకారాల్లో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారని వివరించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకటరావు,కమిటీ సభ్యులు కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన సాంబశివరావు, పిళ్ళా విజయ్ కుమార్ , బంక హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పొందుగలలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**దోమల నివారణకై ప్రత్యేక చర్యలు**

**సర్పంచ్ గుగులోతు కోటమ్మ పర్యవేక్షణలో గ్రామంలో ఫాగింగ్**





**మైలవరం అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మండలంలోని పొందుగల గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నా యి. ముఖ్యంగా దోమల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్, జాతీయ అవార్డు గ్రహీత గుగులోతు కోటమ్మ పర్యవేక్షణ లో శనివారం సాయంత్రం గ్రామంలోని వీధులలో ఫాగింగ్ చేశారు. డ్రైనేజీలలో పూడికను తొలగించడం,ఫాగింగ్ చేయడం,దోమల నివారణ చర్యల్లో భాగంగా నిల్వవున్న మురుగునీటిపై మాలాథిన్ మందులను పారిశుధ్య కార్మికులచేత పిచికారి చేయిస్తున్నారు. గ్రామంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా గ్రామ సర్పంచ్ ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామంలోనీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమల నివారణ మందును పిచికారి చేశారు. వర్షాకాలం లో వేడి చేసి చల్లార్చి వడపోసిన నీరు మాత్రమే తాగాలని అలాగే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కోటమ్మ గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రమజీవులకు గౌరవం ఆటో డ్రైవర్ల సేవలో ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ రూరల్ అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అమలుచేస్తున్న మరో హామీ ఆటో డ్రైవర్ల సేవ లో కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో గొడారిగుంట నుండి శుభం కాపు కల్యాణ మండపం వరకూ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆటో సోదరులతో కలిసి భారీ ఆటో ర్యాలీ నిర్వహించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడుపూడి సత్తిబాబు ,కాకినాడ రూరల్ టీడీపీ కో కో-ఆర్డినేటర్ కటకం శెట్టి బాబీ, పెంకే శ్రీనివాస్ బాబా , నూరుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్లు శిరంగు శ్రీనివాస్, కొల్లాబత్తుల అప్పారావు, ప్రకాష్ గౌడ్ ,రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు,ఆటో డ్రైవర్స్ సంఘ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల సేవా పథకం ప్రారంభోత్సవం.

## కృష్ణాజిల్లాలో ప్రారంభించిన కలెక్టర్ డీకే బాలాజీ.

**మచిలీపట్నం అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో 11,316 మంది డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 16.97 కోట్ల రూపాయల లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.శనివారం ఉదయం నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 11,316 మంది లబ్ధిదారులకు 16 కోట్ల 97 లక్షల 40వేల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.ఆటో డ్రైవర్లు ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు.మహిళలకు శ్రీ శక్తి పథకం కింద బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించినప్పుడు ఆటో డ్రైవర్లలో ఆందోళన మొదలైందన్నారు.ఇదివరకు గ్రామీణ ప్రజలు ఎక్కడికి వెళ్లాలన్నా, ఏ కార్యక్రమానికి వెళ్లాలన్న, టౌన్ లోకి రావాలన్న ఆర్టీసీ బస్సుల కోసం వేచి చూడకుండా ఆటోల్లో తిరిగేవారన్నారు. ఆ విధంగా వస్తున్న



ఆదాయం తగ్గిపోతుందని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందారన్నారు.ఉచిత బస్సు పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పుడు డ్రైవర్లు పడే ఇబ్బందులను తప్పకుండా ఆలోచిస్తామని, ఆదుకుంటామని చెప్పారన్నారు. అందుకు అనుగుణంగానే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు.రాష్ట్రంలో దాదాపు 3 లక్షల మంది ఆటో రిక్షా మ్యాక్సీ క్యాబ్ మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున 436 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారురాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ప్రధానంగా పనిచేస్తుందన్నారు.తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటిలో చదువుకునే వారందరికీ 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కంటే మిన్నగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం విజయవంతం అయిందన్నారు.కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ 12 నుంచి తొమ్మిది శాతం వరకు తగ్గించి పేద ప్రజలకు వస్తువులను అందుబాటులోకి తెచ్చిందన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ వెంకటస్వామి ఆటో డ్రైవర్ల సమక్షంలో తన పుట్టినరోజును జరుపుకొని కేకును కట్ చేసి అందరికీ పంచారు ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి మార్కెటింగ్ ఏడి నిత్యానందం, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి లంకె వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ వెంకటస్వామి, స్థానిక నాయకులు మాదివాడ రాము, సుబ్రహ్మణ్యం, గడ్డం రాజు, పలువురు, ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకలో జనసేన నాయకులు నల్లగోవుల చలపతిరావు.



**కలిదిండి అక్టోబర్ 4 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం,కొండంగి గ్రామంలో లిఫ్ట్ చైర్మన్ వి.ఎస్.ఎన్. చినరావు ఆహ్వానం మేరకు ఆయన కొత్త ఇంటి గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, సెంట్రల్ ఆంధ్ర జోన్ కో-కన్వీనర్, నియోజకవర్గ డ్రైనేజీల అభివృద్ధి కమిటీ సభ్యులు నల్లగోవుల వెంకట చలపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొని,చినరావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధి పథకాల అమలులో లిఫ్ట్ చైర్మన్ చినరావు చూపిస్తున్న కృషి ప్రశంసనీయమని, గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలకు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు.కార్యక్రమంలో ఎడవల్లి వెంకటేశ్వరరావు,గార రాంబాబు, ఎలవర్తి భవాని,కేసన అంజి, పేపకాయల మౌళి తదితరులు పాల్గొన్నారు.వేడుకలో ఆహ్లాదకర వాతావరణంలో పలువురు ప్రజానాయకులు, గ్రామ ప్రముఖులు చినరావు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాణా వెల్ఫేర్ సొసైటీ వారిచే పాము కాటుకు ఉచిత హోమియోపతి మందు పంపిణీ




**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 4(వార్తాప్రభ)** బాపులాపాడు మండలం కానుమోలు కోఆపరేటివ్ సొసైటీ లో జరిగిన ఒక కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలకు శనివారం రాణా వెల్ఫేర్ సొసైటీ తరుపున పాము కాటుకు నాజ - 200 హోమియోపతి మందు రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ అధ్వర్యంలో పంపిణీ చేసినారు. ఈ సందర్భముగా కొఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ దాన్నే దుర్గారావు మాట్లాడుతూ పాము కాటుకు గురి అయిన వెంటనే 5 బిళ్లలు పది నిమిషాలు తరువాత 5 బిళ్లలు మళ్ళీ పది నిమిషాలు తరువాత 5 బిళ్లలు వేసుకొని దగ్గర్లో ఉన్న గవర్నమెంటు హాస్పిటల్ నందు చికిత్స కోసం తప్పనిసరిగా వెళ్ళాలి, హాస్పిటల్ చేరే సమయం లో ఈ మాత్రలు రక్షణగా మరియు ప్రమాద తీవ్రత అరికట్టే విధంగా సహాయ పడుతుంది. పాము కాటుకు గురైన వ్యక్తి త్వరగా కోలుకుంటారు అన్నారు. కానుమోలు సర్పంచ్ యేనికేపల్లి సీతమ్మ మాట్లాడుతూ రాణా వెల్ఫేర్ సొసైటీ వారు పాము కాటుకు ఉచిత మందు పంపిణీ తమ గ్రామంలో చేసినందుకు వారికి మా కృతజ్ఞతలు తెలిపారు. రాణా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ కానుమోలు గ్రామ పెద్దలు కోరిక మీద ఉచిత హోమియోపతి మందు పంపిణీ కార్యక్రమం చేశాము అన్నారు. అలాగే ఇతర గ్రామాలలో కూడా చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ సొసైటి సభ్యులు మరియు నీటి సంఘం అధ్యక్షుడు చలమలశెట్టి శివ కుమార్, జనసేన పార్టీ నాయకులు నూకల రాఘవ, బాపులపాడు మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు చిన్నం శ్రీదేవి , దాన్నే మల్లికార్జున రావు , రెడ్డి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## కన్పించే వేల్పులు కన్నోళ్లు



| | |
|---|---|
| తల్లిదండ్రుల ప్రేమను | కన్పించే తల్లిదండ్రులు |
| వారు చేసే సేవను | దేవుని ప్రతిరూపాలు |
| లెక్కింపగ అసాధ్యము | కుటుంబాన దీపాలు |
| వారి ఋణం తీర్చలేము | ప్రేమతో పలకరించు |
| త్యాగానికి ప్రతీకలు | వారి మదులు పులకరించు |
| పూజింపగ అర్హులు | సాటిలేరు కన్నోళ్లకు |
| అమ్మానాన్నలు మహిలో | ప్రేమగల హృదయాలకు |
| ఇల తలపోయుము మదిలో | -గద్వాల సోమన్న, |
| మింటిలోన రవిచంద్రులు | ఎమ్మిగనూరు, 9966414580 |

## ఆదర్శవంతమైన రెడ్ క్రాస్ సొసైటీగా నిలిపేందుకు కృషి చేస్తాం.. - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలోనే ఆదర్శవంతమైన కృష్ణా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీగా నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశపు మందిరములో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణా జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతన మేనేజ్మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి ఉద్యమ కార్యకర్త డాక్టర్ దాసరి రామకృష్ణ ప్రసాద్ ను జిల్లా కమిటీ చైర్మన్ గా, సిర్విశెట్టి భాస్కర్ ను వైస్ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎలాంటి స్వార్థం లేకుండా సేవా దృక్పథంతో అంకితమైన సేవలను అందిస్తున్న సంస్థ అని పేర్కొన్నారు. 1859లో యుద్ధంలో గాయపడిన సైనికుల పరిస్థితిని చూసి చలించిపోయిన స్విస్ వ్యాపారవేత్త జీన్ హెన్రీ డ్యూనంట్, మానవతా సేవకు రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. 1901లో ఆ సంస్థకు తొలి నోబెల్ శాంతి బహుమతి వచ్చిందన్న సంఘటనను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం దాదాపు 170 సంవత్సరాల చరిత్ర కలిగిన రెడ్ క్రాస్ సొసైటీ, ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలోనూ తన విస్తరించి సేవలను అందిస్తోందని కొనియాడారు. భారతదేశంలో 1920వ సంవత్సరంలో పార్లమెంట్ చట్టం ద్వారా సంస్థను ఏర్పాటు చేశారని, దీనికి జాతీయ స్థాయిలో భారత రాష్ట్రపతి, రాష్ట్రస్థాయిలో గవర్నర్, జిల్లాస్థాయిలో కలెక్టర్లు అధ్యక్షులుగా ఉంటారని అన్నారు. విద్య, వైద్యం,



జీవనోపాదులు కల్పన రంగాలలో కూడా రెడ్ క్రాస్ సంస్థ తన సేవలను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. సంస్థకు విరాళాలు అందించడంలో కూడా దాతలు వెనుకాడకుండా ముందుకు వస్తున్నారంటే అది కేవలం సంస్థకు ఉన్న విశ్వసనీయతని అన్నారు. కృష్ణాజిల్లా శాఖ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థను దేశంలోని ఆదర్శవంతమైన సంస్థగా నిలిపేందుకు కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యునాంట్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ అబ్జర్వర్ రామచంద్ర రాజు ప్రసంగించి రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, సంస్థ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను ఆయన ఈ సందర్భంగా వివరించారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, రెడ్ క్రాస్ ప్యాట్రన్, వైఎస్ ప్యాట్రన్, జీవిత సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరులో "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ఘనంగా ప్రారంభం



**కైకలూరు అక్టోబర్ 4 (వార్తా ప్రభ)** కైకలూరు మండల కేంద్రంలో శనివారం "ఆటో డ్రైవర్ సేవలో పథకం" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో, రాష్ట్ర ప్రజా హామీల కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు (కె.కె. బాబు), టిడిపి నాయకులు వీరాబత్తిన సుధ, టిడిపి మైనారిటీ నాయకులు ఎం.డి. ఉస్మాన్, రవాణా శాఖ అధికారులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు అనేక మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు, "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా కూలీ వర్గాలకు, ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సామాజిక, ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ఈ పథకం దోహదపడుతుందని, ప్రభుత్వం ప్రజా హామీలను నెరవేర్చడంలో దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని తెలిపారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయం చేయాలంటూ వృద్ధ దంపతులు ఆవేదన






**చేజర్ల అక్టోబర్ 4 (వార్తాప్రభ)** పిల్లలు లేరని చెల్లెలు కొడుకును దత్తు తీసుకొని పెంచి పెద్ద చేస్తే మామ ఆస్తి పైన కన్నేసి వారిని చిత్రహింసలకు గురి చేస్తున్న సంఘటన నెల్లూరు జిల్లా చేజర్ల మండలం వావిలేరు గ్రామంలో చోటుచేసుకుంది.వావిలేరు గ్రామానికి చెందిన అమ్మినేని రమణయ్యకి పెళ్లయిన పిల్లలు లేరు.ఆయన చెల్లెలు కొడుకు పెంచలయ్యని దత్తు తీసుకొని పెద్ద వాడిని చేసి రమణయ్యే ఇంటి పక్కనే స్థలం ఇచ్చి ఇల్లు కట్టి ఇస్తే మాకు వృద్ధాప్యం వచ్చిన తరువాత మా ఆస్తి మీద కన్ను వేసి మా ఇల్లు పొలం తనకు కావాలంటూ మమ్మల్ని చిత్రహింసలకు గురి చేస్తున్నారని వృద్ధ దంపతులు మీడియా ముందు ఆవేదనతో విలపించారు. కనీసం బాత్ రూమ్ లోకి వెళ్లేందుకు కూడా లేకుండా తాళాలు వేశారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని వారు వాపోయారు.స్థానిక ఎస్సైని కంప్లైంట్ ఇచ్చి మూడు రోజులు అవుతున్న న్యాయం చేయలేదని అడగడంతో మంత్రి పిఏ కమల్ అనే అతను ఫోన్ చేస్తున్నాడని వెళ్లొద్దంటున్నాడని సాకులు చెప్పి మాకు న్యాయం చేయకుండా స్థానిక ఎస్సై కాలయాపన చేస్తున్నాడు అంటూ వారు వాపోయారు.గ్రామంలో ఉన్న కొందరు అతని వైపే సపోర్టు చేస్తుండడంతో మాకు న్యాయం చేసే వారు లేకుండా పోయారన్నారు.సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆ వృద్ధు దంపతులు వేడుకుంటున్నారు.

## వీరపనేని గూడెంలో జాతీయ పోషణ కార్యక్రమం



**గన్నవరం, అక్టోబర్ 4:(వార్తాప్రభ)** జాతీయపోషణ కార్యక్రమంలో భాగంగా శనివారం గన్నవరం మండలం వీరపనేనిగూడెం లోని,అంగన్వాడి కేంద్రంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పర్యావరణ సంరక్షణ గురించి పోషకాహారం గురించి పోషకాహార లోపాలనుఎలా నివారించుకోవడం,ఆరోగ్యకరమైనజీవన శైలి ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవడం గురించి లబ్ధిదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ఆరెపల్లిజేజమ్మ, సూపర్వైజర్ జె సత్యవాణి, ఆశావర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఘనంగా గ్యార్వీ షరీఫ్ పండుగ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):** పశ్చిమ ఇబ్రహీంపట్నంలో గ్యార్వీ షరీఫ్ పండగ సందర్భంగా వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసేఆజం చిహ్నమైన జెండాను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేశారు. పలు వీధుల్లో జరిగిన ఊరేగింపును ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఆహ్వానించారు. పండుగ సందర్భంగా మసీదు వద్ద భారీ అన్నదానం నిర్వహిస్తున్నట్లు మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ కోశాధికారి కరీముల్లా, హసన్ అహ్మద్, షేక్ దావూద్, షేక్ గోరే, అలీ ఖాన్, కరిముల్లా ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిత్రకళ పోటీలో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరిచిన చేజర్ల విద్యార్థులు



**చేజర్ల అక్టోబర్ 4 (వార్తాప్రభ)** క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ 10వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన స్కూల్ లెవెల్ పోస్టల్ చిత్రకళా పోటీలో చేజర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు.డ్రాయింగ్ మాస్టర్ తోట కిషోర్ కుమార్ శిక్షణలో 9వ తరగతి విద్యార్థిని డివి కామాక్షి ఇషాని రెండవ స్థానం 7వ తరగతి విద్యార్థిని ఎండి షహనాజ్ ఫాతిమా మూడవ స్థానం సాధించారు.ఈ విజయాలను పురస్కరించుకొని కిషోర్ కుమార్‌కు "గ్రేట్ క్రియేటివ్ టీచర్ అవార్డు" లభించింది.స్కూల్ యాజమాన్యం ఆయనను అభినందిస్తూ గర్వంగా ఉంది అని సంతోషం వ్యక్తం చేసింది.

## నెర్నూర్ లో పౌష్టికాహారం మాసోత్సవం

### పోషకాహారం పై అవగాహన కల్పించిన... సిడిపిఓ సునీలత



**చేజర్ల అక్టోబర్ 4 (వార్తాప్రభ)** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పౌష్టికాహార మాస ఉత్సవాలలో భాగంగా శనివారం నేర్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని కొలప నాయుడుపల్లి 1 అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాస ఉత్సవం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమములో తల్లులు గర్భవతులు బాలింతలు పిల్లలకు అందించవలసిన పోషకాహారం గురించి అవగాహన కల్పించారు.చిరుధాన్యాలు ఆకుకూరలు పాలు గుడ్లు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాల సంజీవిని కిట్టు పిల్లలకి ఇచ్చేటువంటి బాలామృతం ఇవన్నీ ఏ విధంగా వాళ్ళు పోషక విలువలు పోకుండా తయారు చేసుకొని తినవచ్చో వీడియోల రూపంలో తయారు చేసుకునే విధానాన్ని తల్లులందరికీ తెలియజేస్తూ ప్రతి తల్లి రక్తహీనత లేకుండా పోషక విలువలు ఉన్నటువంటి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో 3 నుండి6 సంవత్సరాల పిల్లలకు ఆట పాటల ద్వారా విద్య నేర్పిస్తూ పూర్తి విద్య అవగాహనతో ప్రాథమిక పాఠశాలకు వెళ్లేటట్లు పిల్లలందరి పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని అంగన్వాడీ సర్వే పరిధిలో ఉన్నటువంటి ప్రతి బిడ్డను కూడా అంగన్వాడీ కేంద్రానికి పంపించవలెనని సిడిపిఓ సునీలత మాట్లాడారు.ఈ కార్యక్రమం నందు సూపర్వైజర్ ఎం.పద్మ ఎంఎల్ హెచ్ పి జె.మాధురి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమలాపురం డిసి చైర్మన్ చంద్రమోహన్ కు సతీ వియోగం



**పెడన అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కమలాపురం డిసి చైర్మన్ సీనియర్ నాయకులు నల్లమోతు చంద్రమోహన్ కు సతీ వియోగమయింది ఆయన సతీమణి విజయకుమారి శనివారం సాయంత్రం 5 గంటలకు స్వర్గస్తులు అయినారు. ఆమె వయస్సు 75 సంవత్సరాలు. పూర్వపు బంటుమిల్లి సమితికి ఆమె కోఆప్షన్ సభ్యురాలిగా పనిచేశారు.జనసేన నియోజకవర్గం నాయకుడు నల్లమోతు రఘురామ్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఆదివారం నాడు పెడన మండలం కమలాపురం గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని రఘురాం తెలిపారు. విజయ్ కుమారి మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు సంతాప తెలిపారు.

# గంగమ్మ ఆలయ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

**● నగర పాలక సంస్థ మేయర్, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్ ఇ సి మెంబర్ డాక్టర్ శిరీష పిలుపు ● ఆలయ అభివృద్ధికి 5 లక్షలు అందించిన మేయర్ కుటుంబ సభ్యులు.**



**తిరుపతి :అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి గ్రామ దేవత గంగమ్మ ఆలయ అభివృద్ధి అవసరాల నిమిత్తం ప్రవేటు స్థలం కొనుగోలు కోసం 5 లక్షలు విరాళం టిటిడి మాజీ చైర్మన్ మా పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా అందివ్వడం సంతోషంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైష్ణవి హాస్పిటల్ అదినేత తన భర్త డాక్టర్ మునిశేఖర్, ఇతర తమ కుటుంబ సభ్యులతో కలిపి తమ విరాళాన్ని ఆలయ ఈఓకి కరుణాకర్ రెడ్డి చేతులు మీదుగా



అందించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మీడియాతో మాట్లాడుతూమన అందరి గ్రామ దేవత గంగమ్మ ఆలయ అవసరాల కోసం ఆలయానికి అనుకుని ఉన్న ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేయడానికి అవసరమైన నిధులు కోసం ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో గంగమ్మ భక్తులుగా మా కుటుంబం కూడా భాగస్వామ్యం కావాలని బావించి ఐదు లక్షల రూపాయలు ఆలయ ఈఓ కి అందివ్వడం జరిగింది. స్థలం కొనుగోలు కోసం ఈ విరాళాన్ని వినియోగించాలని అధికారులను కోరారు. భూమన కరుణాకర్ రెడ్డి చేతులు మీదుగా ఇవ్వాలని ఎందుకు నిర్ణయించుకున్నాము అంటే గంగమ్మ ఆలయ అభివృద్ధి కోసం వారు తీసుకున్న నిర్ణయాలు, కృషి కారణంగానే వారి చేతులు మీదుగా అందివ్వడం సముచితంగా ఉంటుందని భావించాము. భూమన ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే ఆలయానికి అనుకుని ఉన్న కొంత ప్రవేటు స్థలం కొనుగోలు చేస్తే ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాలకు ఉపయోగంగా ఉంటుందని సంకల్పించారు. సాంకేతిక కారణాలతో ఆగిన ఈ మంచి కార్యక్రమం నేడు ముందుకు సాగుతుంది అంటే నాడు భూమన చేసిన సంకల్పం. ఆనాడే మా కుటుంబం మనం కూడా ఈ కృషిలో భాగస్వామ్యం కావాలని నిర్ణయం తీసుకున్నది. ఈ రోజుకు అది జరగడం ఆనందంగా ఉంది. కరుణాకర్ రెడ్డి ఎమ్మెల్యే గా టిటిడి చైర్మన్ గా ఉన్నప్పుడు రోజు రోజుకు భక్తులు సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఆలయ అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టిటిడి నిధులను కేటాయించడం, దేవాదాయ శాఖ, టీటీడీ, నగరపాలక సంస్థ, ఇతర ప్రభుత్వ సంస్థలు ప్రజల సహకారంతో అత్యంత వైభవోపేతంగా జాతరను నిర్వహించిన విషయం తెలిసిందే. మాజీ ముఖ్యమంత్రి మా పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడి తిరుపతి గంగ జాతరకు అధికారిక గుర్తింపు ఇవ్వడం, ఆలయ జీర్ణోద్ధరణ , విస్తరణ పనులు , ప్రహరీ నిర్మాణం పూర్తి చేశారు, దాతల సహకారంతో వజ్ర కిరీటం అమ్మవారికి చేయించారు. గంగమ్మ మన గ్రామ దేవత తిరుపతి నగర ప్రజలను కంటికి రెప్పలా నిత్యం కాపాడుతున్న తల్లి. భక్తుల సంఖ్య పెరుగుతుంది కానీ ఆ తల్లి ప్రాశస్త్యం నేటి తరానికి తెలియచెప్పండం మన బాధ్యత. ఆ బాధ్యతను దృష్టిలో ఉంచుకుని కరుణాకర్ రెడ్డి తిరుపతి గంగ జాతరను ఎంత వైభవం జరిపారో తిరుపతి నగర ప్రజలకు తెలుసు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రచారం ద్వారా ప్రజలకు తిరుపతి గంగమ్మ ఆలయ చరిత్రను నేటి తరానికి అందించే ప్రయత్నం విస్తృతంగా చేసారు. స్వయాన శ్రీనివాసుని చెల్లెలు అయినందున తిరుమల బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించడానికి వచ్చినప్పుడు మొదట గంగమ్మను దర్శనం చేసుకున్న తర్వాత తిరుమలకు వెళ్ళే మంచి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి . ఈ మంచి సాంప్రదాయాన్ని నేటి ప్రభుత్వం కూడా కొనసాగిస్తే బాగుంటుంది. నాటి సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ మంత్రి వర్గ సభ్యులతో సారే ఇప్పించడంతో బాటు నగర పరిధిలోని ప్రతి డివిజన్ లో జాతర ఏర్పాట్లు చేసారు. ఇలా చేయడం ఉద్దేశ్యం నేటి తరానికి గంగమ్మ మహత్యం తెలియచెప్పడం.మా నగరపాలక సంస్థ నాడు తీసుకున్న రోడ్ల విస్తరణ వల్ల ఆలయం చుట్టూ ఎంతో మంచి వాతావరణం నెలకొన్నది, భక్తులకు సౌకర్యంగా మారింది. ఆ మార్పు నేడు మీకు కనిపిస్తుంది. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా గంగమ్మ ఆలయ అభివృద్ధికి శక్తి వంచలేకుండా కృషి చేస్తుంటామన్నారు.తిరుపతి లోని ప్రజలు కూడా గంగమ్మ దేవాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ గురుమూర్తి, డాక్టర్ హేమా కుమార్ రెడ్డి,డాక్టర్ హరిబాబు, డాక్టర్ రమేష్, మునయ్య, సురేష్ యాదవ్,చింతా రమేష్, అంకయ్య , వెంకటేష్,బత్తయ్య, పురుషోత్తం,సూరి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా (05-10-25) ఆదివారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఎస్ పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ ఇ. రామమూర్తి (ఎఫ్ ఎ సి ) గారు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కరెంట్ ఆఫీస్ దగ్గర రామాలయం ఏరియా, గ్యాస్ కంపెనీ ఏరియా, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, శ్రీనగర్ కాలనీ మొత్తం, గాంధీ బొమ్మ సెంటర్,గౌడ్ పేట, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, మెయిన్ రోడ్ మొత్తం, బుద్ధ వారం రోడ్డు, సుబ్బారావు నగర్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు

# సూపర్ సిక్స్ లో నెరవేరిన మరో హామీ

**కాకీ యూనిఫామ్ ధరించి ఆటోలో ప్రయాణించిన ఎమ్మెల్యే...**



**పెదన అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వ హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ లో మరో హామీ నెరవేర్చామని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం నాడు స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్లకు 15000 అందించే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా తోటమూలలోని పార్టీ కార్యాలయం నుంచి ఆటోలో ఆయన కాకి యూనిఫామ్ ధరించి స్వయంగా ఆటోలో ప్రయాణించి ర్యాలీ



నిర్వహించారు. నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుంచి 1375 మంది ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లుగా ఎమ్మెల్యే చెప్పారు. వీరికి రెండు కోట్ల 65 లక్షల 50 వేల రూపాయలను అందిస్తున్నట్లు వివరించారు. భారీ ఎత్తున హాజరైన ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు నష్టం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లు కూడా తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. అలాగే శాసనసభ్యుడిని ఆటో డ్రైవర్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ కార్యనిర్వహణాధికారి కన్నమ నాయుడు జడ్పీటిసి నగేష్ మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ డిసి చైర్మన్ పోతన లక్ష్మీ నరసింహస్వామి బంటుమిల్లి మండల టిడిపి అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు జనసేనకౌన్సిలర్ మట్టా నాగ పావని వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయ్‌కు చేరువయ్యేందుకు బీజేపీ పావులు.. సమీకరణలు మారనున్నాయా..



**న్యూఢిల్లీ:** తమిళనాడులోని కరూర్‌లో టీవీకే చీఫ్ విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట అనంతర నేపథ్యంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. విజయ్ పార్టీ టీవీకే కు చేరువయ్యేంతకు బీజేపీ పావులు కదుపుతోందని విశ్వసనీయ వర్గాల సమాచారం. విజయ్‌కు ఉన్న విస్తృతమైన అభిమానుల ఫాలోయింగ్‌ను 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించుకునే ఆలోచనలో బీజేపీ ఉందని అంటున్నారు. ఇందులో భాగంగా విజయ్‌ను డీఎంకే అన్యాయంగా టార్గెట్ చేసినప్పటికీ అతను ఒంటరి అయినట్టు కాదని బీజేపీ సీనియర్ నేత ఒకరు టీవీకే నాయకత్వానికి సంకేతాలు పంపారని తెలుస్తోంది. డీఎంకేను అన్నిరకాలుగా కార్నర్ చేయాలని తాము కూడా కోరుకుంటున్నందున విజయ్‌ను సహనంతో ఉండాలని బీజేపీ సూచించినట్టు చెబుతున్నారు.కరూర్ తొక్కిసలాట సంక్షోభం అనంతరం విజయ్ భవిష్యత్ పొలిటికల్ ర్యాలీలపై అనిశ్చితి ఏర్పడింది. ఇది తన జీవితంలో ఎన్నడూ చూడని విషాదకర ఘటన అని, ఇది తనను ఎంతో బాధించిదనీ, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తనకు బాసటగా నిలిచిన రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఇటీవల విజయ్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు.టీవీకే ఒంటరిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని విజయ్ ఇటీవల ప్రకటించారు. అయితే ఇటీవల జరిగిన పరిణామాలతో ఆయన తన రాజకీయ వ్యూహాలలో మార్పులు చేసుకునే అవకాశాలున్నాయని అంటున్నారు. ఇక.. అధికార డీఎంకే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని బీజేపీ బలంగా నమ్ముతోంది. ఈ నేపథ్యంలో టీవీకేను కూడా తమతో కలుపుకొని వెళ్లిన పక్షంలో వ్యతిరేక ఓట్లు చీలకుండా గంపగుత్తుగా ఎన్డీయే కూటమికే పడే అవకాశాలు ఉంటాయని విశ్వసిస్తోంది. సెప్టెంబర్ 27 తొక్కిసలాట ఘటన అనంతరం బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే బృందం కరూర్‌లో పర్యటించింది. 41 మంది మరణానికి దారితీసిన తొక్కిసలాటకు కేవలం టీవీకేనే తప్పుపట్టడం సరికాదని, ప్రభుత్వ నిర్వహణా లోపాలే ప్రధాన కారణమని బీజేపీ చెబుతోంది.మరోవైపు తొక్కిసలాటకు తప్పంతా టీవీకేదేనని డీఎంకే చెబుతుండగా, ఇతర పార్టీలు ముఖ్యంగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు విజయ్ ప్రస్తావన పెద్దగా చేయకుండా.. ఎన్నికైన ప్రభుత్వంగా స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే తన బాధ్యత నుంచి తప్పించుకోలేదంటూ విమర్శలు చేస్తున్నాయి. ఇదే సమయంలో అన్నాడీఎంకేతో పొత్తుకు ఎలాంటి అవాంతరం లేకుండా బీజేపీ ఆచితూచి అడుగులు వేస్తోంది. అన్నాడీఎంకే సంస్థాగతంగా బలంగా ఉందని, మంచి క్యాడర్ ఉందని బీజేపీ బలంగా నమ్ముతోంది. విజయ్‌కున్న అభిమానుల బలం తోడయితే దక్షిణాదిలో పట్టు సాధించాలనే ఎన్డీయే ఆశలకు బలం చేకురుతుందని కూడా విశ్వసిస్తోంది.కాగా, తొక్కిసలాట ఘటనపై టీవీకే, అధికార డీఎంకే మధ్య 'బ్లేమ్ గేమ్' నడుస్తోంది. చెప్పిన సమయానికి ఏడుగంటలు ఆలస్యంగా సభావేదిక వద్దకు విజయ్ రావడం వల్లే తొక్కిసలాట జరిగి ఘోర విషాదం చోటుచేసుకుందని పోలీసులు ఆరోపిస్తున్నారు. పోలీసుల లాఠీచార్జి కారణంగానే తొక్కిసలాట జరిగిందని విజయ్ పార్టీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో మద్రాసు హైకోర్టు ఈ ఘటనపై సిట్ విచారణకు ఆదేశించింది.

# ఘనంగా కనక దుర్గ అమ్మ వారి నిమజ్జనం...



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 4(వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా పండగ శ్రీదేవి నవరాత్రులు పూజలు పూర్తిచేసుకుని శనివారం శ్రీ కనకదుర్గ అమ్మవారి నిమజ్జనం కార్యక్రమం ఆలయ అధికారులు, సిబ్బంది ఆలయ పురోహితులు అర్చకులు,భజంత్రీలు, హొంగార్డ్స్ సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించి న్నారు.

# గ్యార్వీ పండుక వేడుకల్లో పాల్గొన్న చైర్మన్



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):**పశ్చిమ ఇబ్రహీంపట్నంలో గ్యార్వీ షరీఫ్ పండగ వేడుకలు శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌసేఆజం చిహ్నమైన జెండా వద్ద ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ప్రసాదాలు అందించారు మస్జిద్ కమిటీ సభ్యులు.

# పిల్లల ప్రాణాలు తీస్తున్న దగ్గు ముందు..

**రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కలకలం**




**జైపూర్, అక్టోబర్ 4:** రాజస్థాన్‌లో దగ్గు మందు సిరప్ తాగిన మరో ముగ్గురు పిల్లలు మరణించడం కలకలం రేపుతోంది. సికార్ జిల్లాలో డెక్స్ట్రోమెథార్ఫాన్ లిఫ్యుట్ కలిగి ఉన్న కాఫ్ సిరప్ తాగిన పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురై ఐసీయూలో చేరారు. వీరిలో మొత్తం ముగ్గురు పిల్లలు మరణించగా, మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. అటు మధ్యప్రదేశ్‌లో తొమ్మిది మరణాలతో కలిపి మొత్తం 11 మంది పిల్లలు బలయ్యారు.దీంతో రాజస్థాన్ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. మందుల నాణ్యతా ప్రమాణాల విషయంలో అలసత్వం చూపారనే కారణంపై డ్రగ్ కంట్రోలర్ రాజారాం శర్మను విధుల నుంచి సస్పెండ్ చేసింది. జైపూర్‌కు చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన 19 మందులు, ముఖ్యంగా డెక్స్ట్రోమెథార్ఫాన్ కలిగి ఉన్న కాఫ్ సిరప్‌ల పంపిణీని పూర్తిగా ఆపేసింది. 2012 నుంచి 10,000కి పైగా శాంపిల్స్ పరీక్షించగా 42 మందుల నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నాయని %=మీజూ% ఎండీ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.ఈ నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఈ అంశంపై హైలెవల్ ఇన్వెస్టిగేషన్‌కు ఆదేశాలు జారీ చేశారు. మందుల నాణ్యతపై ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్స్ ప్రకారం పిల్లలు, గర్భిణులకు సంబంధించి ప్రమాదకర మందుల వార్నింగ్ లేబుల్స్ తప్పనిసరి చేశారు. అటు, కేంద్రం 2021 అడ్వైజరీ ప్రకారం 4 ఏళ్ల లోపు పిల్లలకు డెక్స్ట్రోమెథార్ఫాన్ ఇవ్వొద్దని పునరుద్ఘాటించింది.తమిళనాడులో కోల్డ్రిఫ్ కాఫ్ సిరప్‌లో డయిథైలీన్ గ్లైకాల్ కలుపుతున్నారని ల్యాబ్ టెస్టులు నిర్ధారించాయి. దీంతో కంచీపురంలోని శ్రేసన్ ఫార్మా ప్రొడక్షన్‌ను ఆపేసి, లైసెన్స్ రద్దు చేసేందుకు షో-కాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సిరప్ మధ్యప్రదేశ్, రాజస్థాన్‌కు సరఫరా అయినట్టు నిర్ధారించారు.

# కరూర్ ఘటనపై నివేదిక వెల్లడించండి

**చెన్నై:** కరూర్‌లో తమిళ గ వెట్రి కళగం (టీవీకే) రాజకీయ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటపై పూర్తిస్థాయి నివేదికను బహిర్గతం చేయాలని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌కు భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన ఎంపీల నిజనిర్ధారణ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ కమిటీ సీఎంకు శుక్రవారం లేఖ రాసింది. టీవీకే అధ్యక్షుడు విజయ్ గత శనివారం కరూర్‌లో చేపట్టిన రోడ్‌షోలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతిచెందగా, మరో 110 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.%ఈ నేపథ్యంలో కరూర్ ఘటనపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని కేంద్రమాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలో ఎంపీల బృందాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నియమించారు. ఎంపీలు హేమమాలిని, తేజశ్వి సూర్య, బ్రిజ్‌లాల్, శ్రీకాంత్ షిండే (శివసేన), అపరాజిత సారంగి, రేఖాశర్మ, పుట్టా మహేశ్‌కుమార్ (టీడీపీ)తో ఏర్పాటైన ప్రత్యేక బృందం కరూర్‌లో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చింది.కరూర్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కూడా ఈ ఎంపీల బృందం పరామర్శించింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితర ఉన్నతాధికారులతో సమావేశమైంది. ఈ కమిటీకి సారథ్య వహించిన ఎంపీ అనురాగ్ ఠాకూర్ సీఎం స్టాలిన్‌కు రాసిన లేఖలో వివరాలిలా ఉన్నాయి. ఎన్డీఏ కూటమి తరపున ఎనిమిది మంది ఎంపీల బృందం తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాలను కలుసుకున్నామని, ఈ దుర్ఘటనపై అన్ని వైపుల నుంచి సందేహాలు వస్తున్నాయన్నాని ఆ లేఖలో పేర్కొంది.

# నిబద్ధతతో వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

**ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ రాష్ట్ర స్థాయి వేడుకలు**





**గుంటూరు , అక్టోబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)-** ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి నిబద్ధతతో కృషి చేస్తుందని రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు , హిజ్రల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రెటరీ సూర్య కుమారి తెలిపారు. శనివారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్ లో జరిగిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం %-% 2025 రాష్ట్ర స్థాయి వేడుకలలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు , హిజ్రల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రెటరీ సూర్య కుమారి , జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా , శాసన సభ్యులు గల్లా మాధవి , బూర్ల రామాంజనేయులు , రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు , హిజ్రల మరియు వయోవృద్ధుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణ స్వామి , రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ జి.కోటేశ్వర రావు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు , హిజ్రల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రెటరీ సూర్య కుమారి మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యలను సాధ్యమైనంత వరకు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం వరకు రాష్ట్రంలో 50 వరకు మాత్రమే వున్న వృద్ధాశ్రమాలను 84 కు పెంచడం జరిగిందని , మరో 13 ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించమన్నారు. వయస్సు అనేది కేవలం సంఖ్య మాత్రమే అని , వయోవృద్ధులు చిన్న చిన్న ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఉత్సాహంగా వుంటారన్నారు. గ్రూప్ గా ఏర్పడిన వయోవృద్ధులకు చిన్నపాటి కార్యక్రమాల నిర్వహణకు ఋణాలు సైతం మంజూరు చేసే అవకాశం వుందన్నారు. వయోవృద్ధులు తమ మేధస్సును , అనుభవాలను శిశు గృహాలు , బాల సదనాలు , విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాల విద్యార్థులకు స్వచ్ఛంధంగా అందించాలన్నారు. ప్రతి జిల్లాలోను సీనియర్ సిటిజన్స్ భవనాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని , సీనియర్ సిటిజన్ కార్డులు వాట్సప్ ద్వారా డిజిటల్ కార్డులు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఫిజియోథెరఫీ , బెడ్ సైడ్ కేర్ కు నిధులు మంజూరు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఆసుపత్రిలోను వయోవృద్ధులకు ప్రత్యేకమైన వార్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తల్లి తండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం ఫిర్యాదులను రెవెన్యూ డివిజన్ స్థాయిలో సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మలి సంధ్యలో వున్న వయోవృద్ధ దంపతులు క్వాలిటి జీవన విధానాలను అవలంబించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ వయోవృద్ధులు సమాజంలో జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అచీవర్స్ అని , వారి నుండి స్ఫూర్తి పొందాలన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలలో స్థానిక సమస్యలను వయోవృద్ధుల నుండే ఎక్కువగా తెలుసుకుంటానని , వారికున్న అనుభవంతో అన్ని సమస్యలు పూర్తిగా తెలుస్తాయన్నారు. జీవితంలో గెలిచిన వారి సందేశాన్ని పిల్లలు స్ఫూర్తిగా తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ వేడుకలకు పాఠశాల విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం పిర్యాదులకు సక్రమంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సిటిజన్స్ మానసిక ఆనందం కోసం డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. జీజీహెచ్ లో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల వార్డును మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామ / వార్డు సచివాలయాల్లోని మహిళా పోలీసులు వయోవృద్ధుల రక్షణ బాధ్యతలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని , సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ కుటుంబంలో పెద్దలు అతి ముఖ్యమైన ఆస్తి అని , జన్మనిచ్చిన తల్లితండ్రుల సంక్షేమం చూడవలసిన బాధ్యత పిల్లలదే అన్నారు. మంచి మనసు వున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వృద్ధుల సంక్షేమానికి అవసరమైన అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. నేటి తరానికి వయోవృద్ధుల బాధ్యతల గురించి పాఠ్యాంశాలుగా బోధించాల్సి వుందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గళ్ళ మాధవి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో వయోవృద్ధుల పాత్ర అనిర్వచనీయమని , వారు మార్గదర్శకులుగా పిల్లలు ఆప్యాయత , సహనం , బాధ్యత , స్ఫూర్తిని వయోవృద్ధుల నుంచి పొందే అవకాశం వుందన్నారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు , హిజ్రల మరియు వయోవృద్ధుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణ స్వామి , రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ జి.కోటేశ్వర రావు మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని , అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక భద్రతా పింఛన్లను రూ. 4000 కు పెంచడం జరిగిందన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు , హక్కుల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వయోవృద్ధుల అనుభవాలను యువతరానికి అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంచి ప్రభుత్వంలో భాగస్వామ్యులై సలహాలు అందించాలన్నారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన వయోవృద్ధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు , హిజ్రల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ జి. ప్రకాష్ రెడ్డి , డి ఆర్ ఓ ఎన్ ఎస్ కె . ఖాజావలి , జిల్లా విభిన్న ప్రతిభావంతులు , హిజ్రల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏ.డి దుర్గాబాయి , రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు కె. రామచంద్ర రావు, పరమేశ్వర రెడ్డి , వేంకటేశ్వర రావు , వివిధ జిల్లాల నుండి వచ్చిన వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం

- 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి శ్రీకారం చుట్టింది -ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
- ఆటో కార్మిక సోదరులతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్
- మైలవరం నియోజకవర్గంలో 2,724 మంది ఆటోయజమానులకు రూ.4.08కోట్లు మంజూరు




**మైలవరం,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి శ్రీకారం చుట్టిందని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మైలవరం పట్టణంలో ని ఆర్ టి సి బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కార్యాలయం (తెలుగుదేశం పార్టీ కార్యాలయం) నుంచి నూజివీడు డౌన్ సెంటర్ వరకు శనివారం ఆటో కార్మిక సోదరులతో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వయంగా ఆటో నడిపి అందరినీ ఉత్సాహ పరిచారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడు తూ సీఎం చంద్రబాబు అనంతపురం సభలో ప్రకటించిన విధంగా 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం అమలు చేశారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులైన ఆటో యజమానుల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున నేరుగా రూ.436 కోట్లు ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంతో పోల్చితే లబ్ధిదారుల సంఖ్య కూడా 30 వేల వరకు పెరిగిందన్నారు.మేనిఫెస్టోలో ఈ పథకం లేకపోయినా స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిపోకుండా వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు.ఏ ఒక్క అర్హుడూ మినహాయింపు కాకుండా ప్రతి ఆటో, క్యాబ్ యజమానుల కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం చేరేలా ప్రభుత్వం ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను, వాట్సాప్ ఆధారిత గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు.అలాగే నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు.వర్షాల వల్ల మైలవరం-నూజివీడు రోడ్డు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిందన్నారు. మరికొన్ని రోజుల్లో పనులు పూర్తి అవుతాయని వెల్లడించారు.

**ట్రూ అప్ కాదు...ట్రూ డౌన్:** సీఎం చంద్రబాబు విద్యుత్ చార్జీల విషయంలో మొదటిసారి ట్రూ డౌన్ చేపట్టారన్నారు. దీనివల్ల కరెంటు చార్జీలు తగ్గుతాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి తగ్గింపుతో వస్తువుల ధరలు, ప్రజలకు ఖర్చులు తగ్గినట్లు పేర్కొన్నారు.

**నియోజకవర్గంలో 2,724 మంది ఆటో యజమానులకు రూ.4.08కోట్లు మంజూరు:** మైలవరం నియోజకవర్గంలో 2,724 మంది ఆటో, క్యాబ్ ల యజమానులకు రూ.4,08,60,000లు విడుదల చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.జి.కొండూరు మండలం లో 586 మందికి రూ.87,90,000, ఇబ్రహీంపట్నం మండలంలోని 704 మందికి రూ.1,05,60,000లు, మైలవరం మండలంలో 355 మందికి రూ.53,25,000, రెడ్డిగూడెం మండలంలోని 327 మందికి రూ.49,05,000లు, విజయవాడ రూరల్ మండలంలోని 752 మందికి రూ.1,12,80,000లు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : శాసనసభ్యులు యార్లగడ్డ



**గన్నవరం,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. శనివారం ఉదయం గన్నవరంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసరపల్లి గ్రామం నుంచి గన్నవరం వరకు ఆటోడ్రైవర్లతో ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్యే వెంకట్రావు ఆటో నడిపి డ్రైవర్లను, కార్యకర్తలు ఉత్సాహపరిచారు. ఈసందర్భంగా గన్నవరం నియోజకవర్గంలోని ఈ పథకం లబ్దిదారులకు 2,470 మంది ఆటోడ్రైవర్లకు రూ. 3.70 కోట్ల చెక్ ను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని ఈ పథకం వల్ల ఆటోడ్రైవర్లకు కలిగిన ఇబ్బందిని గుర్తించి వారిని ఆదుకునేందుకు సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఎకౌంట్లో జమ చేస్తున్నట్లు వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.9 లక్షల మంది లబ్దిదారులకు రూ.436 కోట్లు డ్రైవర్ అకౌంట్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. ఆర్ధికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వీటికి నిధుల కోసం సంపద సృష్టిస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ మద్దతు నివ్వాలని కోరారు. అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయటంతోపాటు వచ్చే ఏడాది చివరికి పోలవరం పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ ఎమ్మెల్యే వెంకట్రావు చెప్పారు. తాను చేస్తున్న ఈ ప్రయత్నానికి నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# ముగిసిన బతుకమ్మ సంబరాలు



**విస్సన్నపేట,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఆర్యవైశ్య ఆడపడుచులు బతుకమ్మను తలపై పెట్టుకుని ఊరేగింపుగా రంగురంగుల పూడన పేర్చి అలంకరించిన బతుకమ్మలను తీసుకొని నిమజ్జన కార్యక్రమానికి రావడం జరిగింది. బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగని పూలు బాగా వికసించే కాలంలో జల వనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వస్తుందని భూమితో జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకో పడుతోందని ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా ఆడపడుచులు బొద్దెమ్మ మట్టితో చేసే( దుర్గాదేవి బొమ్మ)ను బతుకమ్మతోపాటు చేసి నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. పండుగ జరిగే తొమ్మిది రోజులు బతుకమ్మ నైవేద్యాలను ఎంగిలిపూల బతుకమ్మ మొదటిరోజు మహా అమావాస్య రోజున బతుకమ్మ వేడుక మొదలవుతుందని బియ్యం పిండి నూకలు కలిపిన నైవేద్యం అందిస్తామని రెండవ రోజు అటుకుల బతుకమ్మ ఆ అశ్వయుజ శుద్ధ పాడ్యమి నా సప్పిడి పప్పు బెల్లం అటుకులతో నైవేద్యం సమర్పిస్తామని మూడవరోజు ముద్దపప్పు బతకమ్మ కు పాలు బెల్లం తో నైవేద్యం, నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మ కు నాన్న బియ్యం పాలు బెల్లం కలిపిన నైవేద్యం, ఐదవ రోజు అట్ల బతుకమ్మ అట్లు లేదా దోశ నైవేద్యం సమర్పిస్తామని, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ కు ఆశ్రయుల పంచమి నైవేద్యము, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ కు బియ్యం పిండిని బాగా వేయించి వేప పండ్లుగా తయారు చేసి అమ్మకు నైవేద్యంగా అందిస్తామని, ఎనిమిదవ రోజు వెన్న ముద్దుల బతుకమ్మ కు నువ్వులు వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేసి సమర్పిస్తామని 9వ రోజు సద్దుల బతుకమ్మ నాడు అదే రోజు దుర్గాష్టమి కావటంతో ఐదు రకాల నైవేద్యాలు అందిస్తామన్నారు పెరుగు అన్నం చింతపండు పులిహోర నిమ్మకాయ అన్నం కొబ్బరి అన్నం నువ్వ తొమ్మిది రోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు జొన్నలు సజ్జలు మినుములు, శనగలు, పెసర్లు పల్లీలు నువ్వులు, గోధుమలు, బియ్యం కాసు బెల్లం పాలు తదితరాలు ఉపయోగిస్తామన్నారు. వంశపారపర్యంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం కృషి చేద్దాం




**కృత్తివెన్ను,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ నడుం బిగించి ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఏడవ తేదీన నిర్వహించే బోరు బాటలో పాల్గొనాలని యుటిఎఫ్ మరియు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. శనివారం మండలంలోని పోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఫ్యాప్టో వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈనెల ఏడవ తేదీన విజయవాడలో జరిగే ధర్నాలో ఉపాధ్యాయులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.వీరాంజనేయులు, బి వీరాస్వామి, ఎస్ ఏడుకొండలు, ఎస్ ఆదినారాయణ, ఉండి పురుషోత్తం, ఎస్ రామకృష్ణ, పి నాగరాజు జె జ్యోతి కే విశ్వనాథం వీ రవిశంకర్రాజమణి అరుణకుమారి ,వరలక్ష్మి ,శేషు కుమారి పట్టాభిరామయ్య ,మురళీకృష్ణ సత్యనారాయణ పాల్గొన్నారు.

# వెంకటేశ్వరుడ్ని భక్తిప్రపత్తులతో దర్శించుకున్న భక్తజనం..




**గుడ్లవల్లేరు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల సందడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తిప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# ఆటో డ్రైవర్లకు 15వేలు వారి ఖాతాలో జమ...

- రాష్ట్ర వ్యాప్తంగా ఆటోడ్రైవర్లు చంద్రబాబుకు జై జైలు..... ● పండుగ వాతావరణం లో ఆటో డ్రైవర్లు.....
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హర్షం...




**అమరావతి,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన మరో హామీ శనివారం ఆటో డ్రైవర్లు సేవలో పథ కాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించడంతో డ్రైవర్లు ఎంతో సంతోషంగా చంద్రబాబుకు జై జైలు పలికారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు ఈ సందర్భంగా తాడేపల్లిలో ఆటో డ్రైవర్లతో కలసి పాతర్ల రమేష్ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని చంద్రబాబు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు లాంచనంగా ప్రారంభించి, ఆటో డ్రైవర్లకు 15వేల రూపా యలు వారి ఖాతాలో జమ చేసినట్టు ఆయన తెలిపారు ఇది మంచి ప్రభుత్వమని ఎన్నికల ముందు ప్రజలకు ఏమి హామీలు ఇచ్చారో అవన్నీ కూడా నెరవేరుతున్నా యని ఆయన తెలిపారు ఆటో డ్రైవర్ల సేవలో' పథకం కింద 2,90,669 మంది ఆటో డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లను జమ చేస్తోందని కూటమి ప్రభుత్వం. ఒక్కో డ్రైవర్ కు ఏడాదికి రూ.15,000ల ఆర్థిక సాయం ఈ పథకం కింద ఇచ్చినట్టు ఆయన తెలిపారు ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం వారి ఖాతాలో జమ కావడంతో ఆటో డ్రైవర్లు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతా వరణం లో బాణాసంచాతో ఆటో డ్రైవర్లు సంబరాలు చేసుకున్నారని మరికొందరు చంద్రబాబుకు జై జైలు సీఎం జిందాబాద్ సీఎం జిందా బాద్ అంటూ నినాదాలు చేసి ర్యాలీలు జరిపారని ఆయన తెలిపారు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని చంద్రబాబు నాయుడు ప్రారంభించ డంతో ఆటో డ్రైవర్లకు ఆనందం తో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు చొరవతో 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ జిల్లాకు 8 రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర పురస్కారాలు

- సమష్టి కృషి ఫలితం ఈ స్వచ్ఛతా పురస్కారాల పట్టం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు పట్టం కడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛాంధ్ర పురస్కారాలు-2025లో ఎన్టీఆర్ జిల్లాకు ఎనిమిది రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయని, సమష్టి కృషి ఫలితమే ఈ స్వచ్ఛ విజయానికి కారణమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్వచ్ఛభారత్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్ర స్థాయిలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర అవార్డులను ప్రకటించిందని.. ఇందులో ఎనిమిది రాష్ట్రస్థాయి పురస్కారాలకు జిల్లా ఎంపిక కావడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. ఈ నెల 6వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు విజేతలకు అవార్డులు అందజేయ నున్నట్లు తెలిపారు. 69 రాష్ట్రస్థాయి పురస్కారాల్లో ఎనిమిది పురస్కా రాలు ఎన్టీఆర్ జిల్లాకు రావడానికి సరైన స్వచ్ఛతా ప్రణాళికల అమలు కారణమని పేర్కొన్నారు. ప్రత్యేక కేటగిరీ అవార్డులు (స్వచ్ఛ్ సర్వేక్షణ్)లో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ విజేతగా నిలిచిందని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ కాలనీల విభాగంలో విజయవాడలోని కేపీ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, స్వచ్ఛ ఆసుపత్రుల విభాగంలో విజయవాడ హెచ్బీ కాలనీ యూపీహెచ్సీ, అనిగండ్లపాడు జీపీడీ - ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఎంపికయ్యాయన్నారు. స్వచ్ఛ అంగన్వా డీలు విభాగంలో కేదారేశ్వరపేట - 3 అంగన్వాడీ కేంద్రం, స్వచ్ఛ బస్ స్టేషన్ల విభాగంలో విజయవాడ బస్ స్టేషన్, స్వచ్ఛ పాఠశా లల కేటగిరీలో విజయవాడ కృష్ణలంకలోని వీఎంఆర్ఆర్ (జి) మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, స్వచ్ఛతా ఎన్జీవోలు కేటగిరీలో రైజ్ సంస్థ ఎంపికైనట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర



స్ఫూర్తిగా: స్వచ్ఛాంధ్ర పురస్కారాల్లో ఎన్టీఆర్ జిల్లాకు జిల్లాస్థాయిలో వివిధ కేటగిరీల్లో 50 పురస్కారాలు లభించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయని.. ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనపైనా ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జిల్లా పంచాయతీ కార్యాలయం, మునిసిపల్ విభాగాలు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నా యని.. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణలోనూ ముందం జలో ఉంటున్నాయన్నారు. బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, 'రెడ్యూస్ %-% రీయూజ్ %-% రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) వంటి విషయాల్లో విస్తృత ప్రజా భాగస్వామ్యంతో జిల్లా స్వచ్ఛమైన విజయాలు సాధిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకునేందుకు కృషిచేస్తామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# కొమ్మారెడ్డి స్కూల్ లో ఘనంగా "కల్చరల్ మీట్"



**కృత్తివెన్ను,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** కొమ్మారెడ్డి స్కూల్ లో ఘనంగా " కల్చరల్ మీట్ " ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి వివిధ రూపాలను భక్తి గేయాలలో ప్రదర్శిస్తూ చేసిన నృత్యాలు, దేశ సైనికుని, రైతు యొక్క కష్టాన్ని ప్రదర్శిస్తూ చేసిన నృత్యాలు, భరత నాట్యం, బతుకమ్మ నృత్య ప్రదర్శన అందరిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన కరాటే ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకి చదువుతో పాటు మన పండగలు, సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఇటువంటి వేడుకలు విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపి మానసిక ఉల్లాసానికి తద్వారా విద్యార్థి సమగ్రాభివృద్ధికి తోడ్పడతాయని తెలియజేశారు. ఈ రోజుల్లో విద్యార్థులు సోషల్ మీడియా, సెల్ ఫోన్ అధికంగా వాడుతూ విద్యలో వెనుకబడడమే కాకుండా తమ ప్రవర్తన, ఆరోగ్య సంబంధమైన సమస్యలకు గురి అవుతున్నారని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమ కోసం పడే కష్టాన్ని, తల్లితండ్రులు విద్యార్థుల పై పెట్టుకుంటున్న ఆశలను, నమ్మకాన్ని వమ్ము చేయకుండా సోషల్ మీడియా, సెల్ ఫోన్ ల వంటి వాటికి సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అద్భుతమైన నృత్య ప్రదర్శనలు చేసిన కొందరు విద్యార్థులకు నగదు పారితోషకాన్ని స్కూల్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి కిషోర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి కిషోర్స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ శ్రీమతి కె. యస్. వి. జి. శోభ యంగ్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి చైతన్య వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కొమ్మారెడ్డి హరణి స్కూల్ హెచ్ ఎం ఎన్.శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుల సమయంలో మానసికారోగ్యం ముఖ్యం - డాక్టర్ సమరం




**విజయవాడ,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** "ప్రకృతి విపత్తులు, యుద్ధాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర మానసిక వత్తిడిని ఎదుర్కొంటారు. ఇటువంటి పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండటం అత్యంత అవసరం" అని ప్రముఖ వైద్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డా?జి. సమరం పేర్కొన్నారు. అక్టోబర్ 4 నుండి 10వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని వాసవ్య నర్సింగ్ హెరీమ్లో డి. రవికుమార్ అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సుజరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సమరం "విపత్తులు అత్యవసర పరిస్థితులలో మానసిక ఆరోగ్యం సేవలు అంశంపై మాట్లాడారు. విపత్తులు, యుద్ధాలు, సామాజిక అశాంతికి గురైన ప్రజలలో భయం, ఆందోళన, నిరాశ, నిద్రలేమి, కుటుంబ సభ్యులను కోల్పోవడం వంటి మానసిక బాధలు ఆ వ్యక్తుల జీవితంపై పూర్తిగా ప్రభావితం చూపుతాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితులు ఎదుర్కొన్న ప్రజల్లో సుమారు ఐదుగురిలో ఒకరు (22శాతం) తీవ్రమైన మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నట్టు సర్వేలో తేలింది. విపత్తుల సమయంలో సరైన సేవలు పొందలేకపోవడం, మద్దతు పొందలేకపోవడానికి ఆ ప్రదేశంలో ఆసుపత్రులు దెబ్బతినడం, మందుల కొరత, సిబ్బందిలేమి, మానసిక సేవల వ్యవస్థలు దెబ్బతినడం కూడా కారణమన్నారు. అందుకని అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యాన్ని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో భాగం చేయడం, సైకో సోషల్ సపోర్టు సేవలను బలోపేతం చేయడం, మందులు, నిపుణులు, సేవా కేంద్రాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం, పిల్లలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు వంటి బలహీన వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ ఎంతో అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిందన్నారు. విపత్తుల సమయంలో మానసిక ఆరోగ్య సేవలకు ప్రభుత్వం స్థానం కల్పించడం, సహాయక గ్రూపులు, అవగాహనా కార్యక్రమాలు, కౌన్సిలింగ్ సెంటర్లు, సపోర్టు లైన్లు ఏర్పాట్లకు సేవా సంస్థలు పూనుకోవడం, బాధపడుతున్నవారిని గుర్తించి, వారి సాధకబాధలు వినడం, సహాయం చేయడం వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య

# డాక్టర్ సీఎల్ వెంకట్రావు 498మంది రోగులకు ఉచిత వైద్యం...





**గుడ్లవల్లేరు,అక్టోబరు 4 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో రాష్ట్ర బీజేపీ నాయకుడు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 498మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలున్న రోగులకు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, దంత సమస్యలకు ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ వైద్యులు, గుండె సంబంధ వ్యాధులకు విజయవాడ సీవీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు. ఆదివారం విజయవాడ కామినేని హాస్పటల్, విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, గుడివాడ హెూమియో డాక్టర్ భవాని, హైదరాబాదు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ హరిహర్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ వెంకట్రావు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188